
చీకటి వెలుగుల రంగేళి..
జీవితమే ఓ దీపావళి



# పల్లె వెలుగు

తెలుగు దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

సబ్ ఎడిటర్ : మహేష్ యాదవ్: | సంపుటి :13 - సంచిక 169 | ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ | బుధవారం 30- 10 - 2024 | పేజీలు : 8 | వెల - 2






## సతీసమేతంగా
## రాజ్ భవన్ కు వెళ్లిన సీఎం చంద్రబాబు

**గవర్నర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన చంద్రబాబు**
**గవర్నర్ కు దీపావళి శుభాకాంక్షలు**
**ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీపై వివరాలు తెలిపిన వైనం**

ఏపీ సీఎం చంద్రబాబు, తన అర్ధాంగి నారా భువనేశ్వరితో కలిసి రాజ్ భవన్ కు వెళ్లారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గవర్నర్ కు పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పిన చంద్రబాబు... ఆయనకు జ్ఞాపికను కూడా బహూకరించారు.

ఈ సందర్భంగా చంద్రబాబు గవర్నర్ తో కాసేపు సమావేశమయ్యారు. ప్రభుత్వ పాలనా విధానాలను వివరించారు. దీపావళి కానుకగా ఈ నెల 31 నుంచి రాష్ట్రంలోని మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని చంద్రబాబు గవర్నర్ కు తెలియజేశారు. ఈ ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ విధివిధానాలను ఆయనకు వివరించారు.

## వచ్చే నెలలో వెలిగొండ పనులు పునఃప్రారంభం

ఒంగోలు పల్లె వెలుగు న్యూస్

గుండ్లకమ్మను పూర్తిచేస్తాం
చెరువుల మరమ్మతులకు నిధులిస్తాం
గత ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూనే పరిష్కార మార్గాల అన్వేషణ
పశ్చిమ ప్రాంతంలో ఎమ్మెల్యేలు, అధికారులతో ముగ్గురు మంత్రుల పర్యటన

దుర్భిక్ష ప్రాంతానికి ఆశాదీపమైన వెలిగొండ ప్రాజెక్ట్‌పై ప్రజల ఆశలు మరోసారి చిగురించాయి. నిర్మాణ తీరుతెన్నులపై నిశిత పరిశీలన చేస్తూ.. ఆర్భాట హామీలు లేకుండా లొసుగులను చూస్తూ.. ముగ్గురు మంత్రులు సాగించిన పర్యటన, చెప్పిన మాటలు అందుకు తోడ్పడ్డాయి. ఎన్నికల హామీలను అమలు చేస్తామంటూ ప్రాథమిక దశలో నీటి విడుదల సమయాన్ని ప్రకటించకుండా పనుల పునఃప్రారంభానికి ముహూర్తం నిర్ణయించడం మంత్రుల పర్యటనలో ముఖ్యాంశమైంది. వెలిగొండ ప్రాజెక్ట్ ప్రాంతంలో మంగళవారం నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతోపాటు ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు గొట్టిపాటి రవి, డీఎస్‌బీవీ స్వామిలు యావత్తు అధికారులు, జిల్లాలోని టీడీపీ ప్రజాప్రతినిధులతో కలిసి సాగించిన పర్యటన సఫలీకృతమైంది.

వివరాలు 2లో




## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను కలిసిన హోంమంత్రి అనిత

పలు అంశాలపై పవన్, అనిత చర్చలు
దీపావళి, ఏపీలో శాంతిభద్రతలు, డయేరియా, బాంబు బెదిరింపులపై చర్చ
పవన్ అడిగిన వాటికి వివరాలు తెలియజేసిన అనిత



ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత ఇవాళ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను కలిశారు. దీపావళి నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏపీలో శాంతిభద్రతలు, భద్రతా ఏర్పాట్లు, విజయనగరం జిల్లా గుర్ల గ్రామంలో డయేరియా పరిస్థితులు, ఏపీలోనూ విమానాలకు, హోటళ్లకు బాంబు బెదిరింపులు రావడం తదితర అంశాలపై పవన్ తో అనిత చర్చించారు. దీపావళి సందర్భంగా అగ్నిప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున... 185 అగ్నిమాపక కేంద్రాలను అప్రమత్తం చేసినట్టు అనిత... పవన్ కు తెలియ జేశారు. బాణసంచా అక్రమ తయారీపై 100, 101 నెంబర్లకు ఫోన్ చేయడం ద్వారా పోలీస్, ఫైర్ విభాగాలకు ఫిర్యాదు చేస్తే తగిన చర్యలు తీసుకునేలా ఏర్పాట్లు చేశామని వివరించారు.

## ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం.

వైసీపీ పాలనలో దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజల సమస్యలు, కనీస అవసరాలు కూడా పట్టించుకోని వైనం
అధికారం వచ్చిన నాలుగు నెలల్లోనే నియోజకవర్గంలో 30 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టా మంత్రి సవిత

2లో



## కాంగ్రెస్ పార్టీపై ఎన్నికల సంఘం ఆగ్రహం




హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయనే ఆరోపణలపై మండిపాటు
ప్రతికూల ఫలితాలు వచ్చినప్పుడు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమర్శ
1,600 పేజీలతో అధికారిక ప్రతిస్పందన విడుదల చేసిన ఈసీ

2లో

## ఇడుపులపాయలో తండ్రి సమాధి వద్ద నివాళులు అర్పించిన జగన్



నేడు ఇడుపులపాయ వచ్చిన జగన్
ఘనస్వాగతం పలికిన పార్టీ శ్రేణులు
పులివెందులలో మూడ్రోజుల పాటు ఉండనున్న మాజీ సీఎం

2లో

## ఆ 'పేలుడు' ఘటనకు 20 ఏళ్లు

- చిన్నారి సహా 12 మంది మృతి
- ఇప్పటికీ మరచిపోని జిల్లావాసులు

**ఆ దుర్ఘటన జరిగి 20 ఏళ్లు కావస్తోంది. దాన్ని జిల్లా వాసులు ఇప్పటికీ మర్చిపోలేక పోతున్నారు. బాణసంచా విక్రయకేంద్రంలో పేలుడు సంభవించి 12 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు దూరంగా ఓ చిన్నారి సైతం బలయ్యారు. సహాయక చర్యల్లో ఉన్న కానిస్టేబుల్ కూడా మృత్యువాత పడ్డారు. పదుల సంఖ్యలో క్షతగాత్రులయ్యారు.**

శ్రీకాకుళం క్రైం, అక్టోబరు పల్లె వెలుగు న్యూస్

29(ఆంధ్రజ్యోతి): దీపావళి వచ్చిందంటే చాలు.. చిన్నారులు, యువకుల్లో ఒకటే సందడి. నెలరోజుల ముందే నుంచే టపాసుల కొనుగోలు.. బాణసంచా తయారీతో బిజీబిజీగా గడుపుతారు. ప్రతి ఇంటా వెలుగులు నింపే.. బాణసంచాతో అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాలు తప్పవు. జిల్లాలో గతంలో పలుచోట్ల జరిగిన ఘటనలే ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

2లో




## దీపావళి కానుకగా వారికి ఇళ్లు ఇవ్వబోతున్నాం: మంత్రి పొంగులేటి



సన్నరకం వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వనున్నట్లు వెల్లడి
రైతులు ఫిర్యాదు చేస్తే అధికారులపై చర్యలు ఉంటాయని స్పష్టీకరణ
రైతులకు ఎక్కడా నష్టం కలగకుండా చూసుకోవాలని అధికారులకు సూచన

2లో

## యాపిల్ సంస్థ తయారీ యూనిట్ ఏర్పాటుకు ఏపీ అనువైన ప్రదేశం: మంత్రి నారా లోకేశ్



అందుబాటులో నైపుణ్యం గల కార్మికులు, మెరుగైన మౌలిక సదుపాయాలు ఉన్నాయన్న మంత్రి
ఒకసారి ఏపీని సందర్శించి పెట్టుబడుల అవకాశాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి
యాపిల్ వైస్ ప్రెసిడెంట్ ప్రియా సుబ్రహ్మణ్యంకు మంత్రి లోకేశ్ ఆహ్వానం

2లో

## మంగళగిరి ఎయిమ్స్ లో డ్రోన్ సేవలు ప్రారంభించిన ప్రధాని మోదీ

ఢిల్లీ నుంచి వర్చువల్ గా డ్రోన్ సేవలకు శ్రీకారం
మంగళగిరి ఎయిమ్స్ నుంచి నూతక్కి పీహెచ్ సీ వరకు వెళ్లిన డ్రోన్
మహిళ బ్లడ్ శాంపిల్ తీసుకుని తిరిగొచ్చిన డ్రోన్
12 కిలోమీటర్ల దూరాన్ని 9 నిమిషాల్లో ప్రయాణించిన వైనం




ప్రధాని నరేంద్ర మోదీ నేడు మంగళగిరిలోని ఆలిండియా ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లో డ్రోన్ సేవలను ప్రారంభించారు. ఢిల్లీ నుంచి వర్చువల్ విధానంలో ఆయన డ్రోన్ సేవలు ప్రారంభిస్తూ బటన్ నొక్కారు. ఇదే కాకుండా, దేశంలోని మరో 10 ఎయిమ్స్ కేంద్రాల్లోనూ డ్రోన్ సేవలను ప్రధాని వర్చువల్ గా ప్రారంభించారు.

బిలాస్ పూర్, రిషికేశ్, బీబీనగర్ (తెలంగాణ), గువాహటి, భోపాల్, జోధ్ పూర్, పాట్నా, రాయ్ బరేలీ, ఇంఫాల్, రాయ్ పూర్ ఎయిమ్స్ కేంద్రాల్లోనూ ఇవాళ డ్రోన్లను ప్రయోగాత్మకంగా పరిశీలించారు.

ఈ క్రమంలో, మంగళగిరి ఎయిమ్స్ నుంచి నూతక్కి పీహెచ్ సీ (ప్రజా ఆరోగ్య కేంద్రం) వరకు డ్రోన్ ను పంపారు. పీహెచ్ సీలో ఓ మహిళకు చెందిన బ్లడ్ శాంపిల్ తో డ్రోన్ ఎయిమ్స్ కు తిరిగొచ్చింది.

మంగళగిరి ఎయిమ్స్ నుంచి నూతక్కి పీహెచ్ సీకి 12 కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఈ దూరాన్ని డ్రోన్ 9 నిమిషాల్లో ప్రయాణించింది. రోగులకు మెరుగైన వైద్య సేవలు, బ్లడ్ శాంపిల్స్ సేకరణలో డ్రోన్ల వినియోగంపై ఈ మేరకు ప్రయోగాత్మకంగా పరిశీలించారు.

## మూసీ నది పునరుజ్జీవ పనులపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన

మూసీ పునరుజ్జీవ పనులపై ప్రభుత్వం ముందుకు వెళుతుందన్న ముఖ్యమంత్రి
నవంబర్ 1వ తేదీన పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడి
సచివాలయంలో పిచ్చాపాటిగా మాట్లాడిన ముఖ్యమంత్రి

2లో



## విదేశాల్లో విద్య, ఉద్యోగ అవకాశాల పై అవగాహన సదస్సు



**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 29 .పల్లె వెలుగు న్యూస్** :నంద్యాల శాంతిరం ఇంజనీరింగ్ కళాశాల లో అక్టోబర్ 29న ఐఈఈఈ మైక్రోవేవ్ థియరీ అండ్ టెక్నాలజీ సొసైటీ విద్యార్థి అధ్యాయం ఆధ్వర్యంలో, కెన కొస్మొస్ కనెక్ట్ సహకారంతో, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాలు, హెచ్.ఓ.డి. డాక్టర్ వై. మల్లికార్జున రావు, సీ.ఎస్.ఈ. హెచ్.ఓ.డి. డాక్టర్ ఎస్.ఎమ్.డి. ఫరూక్ మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి. సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో “అంతర్జాతీయ కెరీర్ల వైపు మరో అడుగు: విదేశాల్లో విద్య, ఉద్యోగ అవకాశాలు” అనే ఒకరోజు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు విదేశాల్లో ఉన్నత విద్య అవకాశాలు, ప్రముఖ విశ్వవిద్యాలయాలలో అందుబాటులో ఉన్న కోర్సులు, అడ్మిషన్ ప్రక్రియ, స్కాలర్‌షిప్‌లు, ఫెలోషిప్‌లు, వీసా ప్రక్రియ, విదేశీ ఉద్యోగ మార్కెట్‌లో ఉద్యోగ అవకాశాలు, వర్కింగ్ వీసాల రకాలు, జీతభత్యాలు, వసతి సౌకర్యాలు, కార్యకలాపాలు మొదలైన అంశాలపై నిపుణులచే వివరణలు అందించబడ్డాయి. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ భవిష్యత్తును ప్రకాశవంతం చేసుకోవాలని కళాశాల ఆశిస్తోంది.

## జాతీయస్థాయి చదరంగ పోటీలకు ఎంపికైన నంద్యాల జిల్లా క్రీడాకారులు





**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 29 .పల్లె వెలుగు న్యూస్** కర్నూల్ లో జరిగిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ చదరంగం పోటీల్లో 19 సంవత్సరాల బాలుర విభాగంలో ఆళ్లగడ్డ కు చెందిన మామిళ్ళ యుగంధర్ నాలుగవ స్థానం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.అదేవిధంగా బాపట్ల లో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి చదరంగ పోటీలలో 17 సంవత్సరాల లోపు బాలుర విభాగంలో నంద్యాల పట్టణానికి చెందిన హర్షవర్ధనాచారి మూడవ స్థానం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయ్యాడు.జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులను నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రవికృష్ణ,రామసుబ్బారెడ్డి అభినందించి జాతీయస్థాయి పోటీలలో మంచి ప్రతిభ కనబరచాలని శుభాకాంక్షలు తెలిపారు.

## గోవింద మాల దుస్తులు పంపిణీ



**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 29 . .పల్లె వెలుగు న్యూస్** నంద్యాల చింతలపల్లె వాసు ఆధ్వర్యంలో అరుంధతి నగర్ కు చెందిన కిట్టు కు గోవింద మాల దుస్తులు పంపిణీ చేశారు.దుస్తులు ఇచ్చిన దాత దస్తగిరి ( బంగారు షాపు ) పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో నరసింహ మాట్లాడుతూ వాసన్న గత 6 సంవత్సరాల నుండి పేద వాళ్లకు భవాని, శివ స్వామి, గోవింద స్వామి దుస్తులు దాతల సహకారంతో అందజేస్తున్నారు అని తెలిపారు.

## నంద్యాల నుండి అరుణాచలముకు స్పెషల్ బస్సులు

**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 29 . పల్లె వెలుగు న్యూస్**



అరుణాచలమునకు స్పెషల్ బస్సునంద్యాల డిపో నుండి ప్రతి పౌర్ణమికి అరుణచలమునకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు నడుపుచున్నట్లు నంద్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ గంగాధర్ తెలిపారు.నవంబరు -2024 నెలలో పౌర్ణమికి 14వ తేదిన ఉదయము 07.30 గంటలకు బస్సు నడుపుచున్నాము ఈ యాత్ర నందు వెళ్ళేటపుడు కాణిపాకము దర్శనము చేసిన తర్వాత అరుణాచలము గిరి ప్రదక్షిణము తర్వాత తిరిగి వచ్చేటపుడు వేలూరు స్వర్ణ దేవాలయము దర్శనము తర్వాత నంద్యాలకు వచ్చును ఈ యాత్రకు రాను పోను చార్జి రూ.1750/- అవుతున్నది, ఈ స్పెషల్ బస్సుకు రిజర్వేషన్ బస్ స్టేషన్ లో టికెట్ తీసుకొనవచ్చును మరియు అన్ లైన్ లో %ఖజూంతీఇశీశీఅశ్రీఅఅవ.ఱఅ% నందు కూడా తీసుకొనవచ్చును. ఈ స్పెషల్ సర్వీసు యొక్క సర్వీసు నం.93802

వివరములకు సంప్రదించవలసిన పోను నంబర్లు :-1. సి .మద్దిలేటి నాయుడు, అసిస్టెంట్ మేనేజరు :7382870767

2. నాయక్, స్టేషన్ మేనేజరు. :7382872756.

# వైయస్ షర్మిలమ్మ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం

### -జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జెంగిటి లక్ష్మీ నరసింహ యాదవ్



**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 29 . పల్లె వెలుగు న్యూస్** ):దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వారసురాలు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు జెంగిటి లక్ష్మీ నరసింహ యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం విజయవాడలో ఆంధ్రరత్న భవన్ కాంగ్రెస్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి అధ్యక్షతన ఏఐసీసీ కార్యదర్శి రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల కోఆర్డినేటర్ పలక్ వర్మ సమక్షంలో జరిగిన సమావేశంలో నంద్యాల జిల్లా నాయకులతో కలిసి హాజరైన లక్ష్మీనరసింహ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతమే షర్మిలమ్మ ధ్యేయమని షర్మిలమ్మ ఒక ప్రణాళిక ప్రకారం జిల్లాల వారీగా సమావేశాలు జరపడం పార్టీ బలోపేతానికి పునాది అని అన్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ నియోజకవర్గ ఇన్చార్జిల సమన్వయంతో పనిచేస్తే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు సాధిస్తుందని పార్టీ కోసం పనిచేసే వారికి పార్టీలో సమ ప్రాధాన్యత ఉంటుందని తెలియజేశారు. నంద్యాల పార్లమెంటులో బీసీలు, ఎస్సీలు, మైనార్టీలు ఎక్కువగా ఉన్నారని త్వరగా నియోజకవర్గ కోఆర్డినేటర్లను నియమిస్తే వారి సమన్వయంతో ప్రతి జిల్లాలో నియోజకవర్గ కోఆర్డినేటర్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, మరియు గ్రామ, వార్డు, బూత్ కమిటీలు వేసి పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని జెంగిటి లక్ష్మి నరసింహ యాదవ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి పి.మహమ్మద్ అలీఖాన్, మరియు నంద్యాల జిల్లా నందలి అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా కోఆర్డినేటర్లు ఆళ్లగడ్డ బరగొడ్ల హుస్సేన్ భాష,ఎమ్ ఎన్ సుబ్బు యాదవ్,గార్లపాటి మద్దిలేటి స్వామి,బాలు యాదవ్,ఇబ్రహీం,ఇస్మాయిల్,ఉస్మాన్, రవి,రమణ, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సిక్కెం నాగరాజు,ఏ.మధుసూదన్ రెడ్డి,గుండాల కిరణ్,మల్లికార్జున,పాపన్న,రఫీ,వడ్డే రాజశేఖర్,సీ. మధు,టీ. విజయ్ కుమార్,యాగంటి, నాయకులు మొదలగువారు పాల్గొన్నారు.



# చిన్నపిల్లలలో గురక నిర్లక్ష్యం చేయరాదు

### -డాక్టర్ మణిదీప్



**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 29 . పల్లె వెలుగు న్యూస్** ):నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో స్థానిక మధుమణి ఆసుపత్రి సమావేశ భవనంలో నంద్యాల ప్రాంత వైద్యులకు నిర్వహించిన నిరంతర వైద్య విద్యా కార్యక్రమంలో “చిన్న పిల్లలలో గురక పై ఆపోహలు, వాస్తవాలు” అన్న అంశంపై మధుమణి ఆసుపత్రి చెవి ముక్కు గొంతు శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ చిత్తలూరి మణిదీప్ ప్రసంగించారు. చిన్నపిల్లలలో గురకను నిర్లక్ష్యం చేయరాదని, ముక్కు వెనుక భాగంలో ఉండే అడినాయిడ్స్ పరిమాణం పెరిగి అది పనిచేసే శక్తి కోల్పోయినప్పుడు, తరచు వాటికి ఇన్ఫెక్షన్ సోకి జలుబు వంటి శ్వాస ఇబ్బందులు వచ్చినప్పుడు శస్త్ర చికిత్స ద్వారా వాటిని తొలగించడం చాలా అవసరం అన్నారు. చిన్నపిల్లలలో శస్త్ర చికిత్స గురించి ఆపోహలు, భయంతో ఆపరేషన్ చేయించకపోతే, ముక్కు ద్వారా శ్వాస సరిగా ఆడక పోవడంతో నోటి ద్వారా పీల్చుకుంటూ ఉండటం, తద్వారా పై దంతాలు ముందుకు రావడం,మూతి ముందుకు సాగడం, తరచూ ఇన్ఫెక్షన్లకు గురి కావడంతో చదువుపై దృష్టి పెట్టలేకపోవడం వంటి సమస్యలకు దారి చేయవచ్చు అన్నారు. చిన్న పిల్లల్లో ఈ శస్త్ర చికిత్సను కాబ్యులేటర్, మైక్రో డిబ్రేడర్, లేజర్ వంటి అధునాతన పరికరాలు ఉపయోగించి , మత్తుమందు వైద్య నిపుణుల పర్యవేక్షణలో జనరల్ అనస్థీషియాలో సురక్షితంగా చేయవచ్చని తాను చేసిన శస్త్ర చికిత్సల వీడియోలు ప్రదర్శించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, నంద్యాల ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ పనీల్



కుమార్, రాష్ట్ర ఐఎంఏ సంయుక్త కార్యదర్శి డాక్టర్ విజయభాస్కర రెడ్డి, రాష్ట్ర మహిళా వైద్య విభాగం కార్యదర్శి డాక్టర్ వసుధ, రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి ,డాక్టర్ అనిల్ కుమార్, సీనియర్ వైద్యులు డాక్టర్ గెలివి సహదేవుడు,నంద్యాల మహిళా వైద్య నాయకులు డాక్టర్ నాగమణి, డాక్టర్ నర్మద, డాక్టర్ కల్పన, డాక్టర్ అరుణ్ కుమారి అధిక సంఖ్యలో నంద్యాల వైద్యులు పాల్గొన్నారు.డాక్టర్ మణిదీప్ కు జ్ఞాపిక అందించి డాక్టర్ రవి కృష్ణ ,డాక్టర్ సహదేవుడు అభినందించారు.

# జీవనశైలి మార్పులతోనే బ్రెయిన్ స్ట్రోక్స్

### వరల్డ్ స్ట్రోక్ డే 2024
### డాక్టర్. చల్లెపల్లె బాబురావు

**కర్నూలు .పల్లె వెలుగు న్యూస్ బ్యూరో...**

బ్రెయిన్ స్ట్రోక్ అనేది సమాజంలో మరణాలకు సంబంధించి రెండవ ముఖ్య కారణం. ప్రతి సంవత్సరం 18 లక్షల మంది స్ట్రోక్ బారిన పడుతూ ఉన్నారు. మన భారతదేశంలో ప్రతి లక్ష మందికి 145 మంది బ్రెయిన్ స్ట్రోక్ బారిన పడుకున్నారు. ప్రతి నిమిషానికి ముగ్గురు బ్రెయిన్ స్ట్రోక్ బారిన పడుతున్నారు. స్ట్రోక్ గురించి అవగాహన కల్పించడానికి ప్రపంచ స్ట్రోక్ సంస్థ అక్టోబర్ 29న స్ట్రోక్ దినోత్సవాన్ని జరుపుకుంటారు.

**బ్రెయిన్ స్ట్రోక్ (పక్షవాతం గురించి అవగాహన ):**

ఒకప్పుడు 50 ఏళ్లు దాటిన వారు బ్రెయిన్ స్ట్రోక్ కు గురయ్యే వారు. ఇప్పుడు 20 నుంచి 35 ఏళ్ల మధ్య వయస్సు వారు స్ట్రోక్కు గురై చికిత్స కోసం వస్తున్నారు. మధ్య వయస్సు వారు పక్షవాతం బారిన పడటంతో వారి కుటుంబాలు ఆర్థికంగా చిన్నాభిన్నం అవుతున్నాయి. అందుకే స్ట్రోక్ కు గురైన తరువాత ప్రతి నిమిషం విలువైనదే.

**బ్రెయిన్ స్ట్రోక్ అంటే ఏమిటి?**

ఎలాంటి ముందస్తు సూచనలు లేకుండా, మెదడుకు ఆక్సిజన్, పోషకాలను తీసుకెళ్లే రక్తనాళాలకు అవరోధం కలగడం లేదా చిట్లడం వల్ల మెదడులోని కొంత భాగం మరణానికి దారితీసి స్ట్రోక్కు గురవుతారు.

**పక్షవాతానికి కారణాలివే:**

- యువత ఎక్కువగా స్ట్రోక్ కు గురవడానికి ప్రధాన కారణం స్మోకింగ్, ఆల్కాహాలు (పొగతాడం, మద్యం సేవించడం)
- జీవన విధానంలో మార్పులు, రక్తపోటు, మధుమేహం, కొలెస్ట్రాల్ ఎక్కువ, ఊబకాయం, గుండె జబ్బులు, ఈస్ట్రోజన్ కలిగి ఉన్న హార్మోన్ థెరపీలు, గర్భనిరోధక మాత్రలు వాడిన మహిళల్లో స్ట్రోక్ వచ్చే అవకాశము ఎక్కువ.
- కొంత మందిలో పుట్టుకతోనే జన్యుపరమైన లోపాల కారణంగా రక్తం గడ్డకట్టే గుణం ఉండి పక్షవావం రావచ్చు.
- అన్యూరిజం వంటి రక్తనాళాల గోడలు బలహీనంగా ఉండటం వల్ల పక్షవాతం రావచ్చును.

పక్షవాతములో రకాలు :

**ఇస్కీమిన్ స్ట్రోక్ :**

రక్తనాళంలో అడ్డంకుల కారణంగా ఈ విధమైన స్ట్రోక్ వస్తుంది. పక్షవాతానికి గురయ్యే వారిలో 80% ఈ రకమైన పక్షవాతానికే గురవుతారు.

హెమరేజిక్ స్ట్రోక్ :

రక్తనాళం చిట్లడం వల్ల వస్తుంది.

పక్షవాతాన్ని గుర్తించడం ఎలా?

1. ఒకవైపు చేయి, కాలు పనిచేయక పోవడం, ఫలితంగా నడవటానికి ఇబ్బంది పడటం
2. ఆకస్మాత్తుగా తల తిరడగం (%ఎవతీఅస్త్రశీ%) మరియు శరీరంలో బ్యాలెన్స్ కోల్పోవడం
3. మూతి ఒకవైపుకు వంకరగా పోవడం
4. మాట్లాడే విధానం సరిగా లేకపోయినా లేదా ముద్దగా మాట వస్తున్నా కూడా స్ట్రోక్ గా అనుమానించాలి.
5. దృష్టి యొక్క ఇబ్బందులు: వ్యక్తి సడన్ గా చూపు కోల్పోవడం మరియు వస్తువులు రెండుగా కనిపించడం కూడా చూస్తాము.
6. అకస్మాత్తుగా, తీవ్రమైన తలనొప్పి రావడం, వాంతులు రావడం, స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు రావచ్చు.

**స్ట్రోక్ను నిర్ధారించడం ఎలా?**

స్ట్రోక్ అనేది అత్యవసర పరిస్థితి. కనుక స్ట్రోక్ యొక్క రోగ నిర్ధారణ వేగంగా జరగాలి మరియు ఎలాంటి రకమైన స్ట్రోక్ వచ్చిందో తెలుసుకోవడం తప్పనిసరి. దాని కోసం సిటీ స్కాన్, ఎం.ఆర్.ఐ బ్రేయిన్ వంటి పరీక్షలు అవసరం అవుతాయి.

స్ట్రోక్ వచ్చిన తరువాత మొదటి 4 - 5 గంటలు అత్యంత కీలకం:

**చికిత్స విధానాలు :**

చికిత్స యొక్క విధానం స్ట్రోక్ రకంపై ఆధారపడి ఉంటుంది. రక్తనాళములో అడ్డంకుల వల్ల వచ్చే (స్ట్రోక్ లో (ఇస్కీమిక్ స్ట్రోక్) థ్రాంబో లైటిక్ థెరపి, మెకానికల్ థ్రాంబెక్టమి వంటివి ఉంటాయి. ఇలాంటి ట్రీట్మెంట్ వల్ల తొందరగా సాధారణ స్థితికి వచ్చే అవకాశం ఉంటుంది.



థ్రాంబో లైటిక్ థెరపీ:

అల్టెప్లేజ్ లేదా టీసక్ట్ ప్లేజ్ అనే ఇంజక్షన్ ఇవ్వడం వల్ల రక్త ప్రవాహాన్ని పునరుద్ధరించ వచ్చును. ఈ ఇంజక్షన్ ను పక్షవాతం లక్షణాలు కనిపించిన 4-5 గంటల్లోనే చేయగలము.

**మెకానికల్ థ్రాంబెక్టమి:**

- థ్రాంబోలైసిస్ ఇంజక్షన్ తో తొలగించలేని పెద్ద గడ్డలను తొలగించ వచ్చును.
- కరోటిడ్ ఎండార్టెక్టమి అనే ట్రీట్మెంట్ స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించ వచ్చును.
- రక్తం పలుచగా చేసే మందులు రెగ్యులర్ గా వాడవలసిన అవసరం ఉంటుంది.
- బీపీ, షుగర్, కొలెస్ట్రాల్ కోసం మందులు వాడాలి.
- హెమరేజిక్ స్ట్రోక్ అయితే బీపీ (రక్తపోటు) తగ్గించాల్సిన అవసరం ఉంటుంది. కొన్నిసార్లు లక్షణాల తీవ్రతనుబట్టి శస్త్ర చికిత్సలు అవసరం అవుతుంది.

ప్రాథమిక వైద్యము తరువాత ఫిజియోథెరపి, ఆక్యుపేషనల్ థెరపి, స్పీచ్ థెరపి, డైటీషియన్, సైకాలజిస్ట్ అవసరం ఉంటుంది.


నివారించడం ఎలా?

స్ట్రోక్ తరువాత చికిత్స తీసుకోవడం కంటే ముందే జాగ్రత్తపడటం మంచిది. దీనికోసం అలవాట్లల్లో మార్పు చేసుకోవాలి. కూరగాయలు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలి. ప్రాసెస్ చేసిన ఆహారాన్ని తగ్గించాలి. రెగ్యులర్ గా వ్యాయామం చేయాలి. ఆల్కాహాల్, దూమపానికి దూరంగా ఉండాలి. బీపీ, షుగర్, కొలెస్ట్రాల్లు కంట్రోల్లో ఉంచుకోవాలి.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మార్పు చేయుటకు సమతా సైనిక్ దళ్ నంద్యాల జిల్లా కమిటీ ఈరోజు మినిస్టర్ కలవడం జరిగినది

**నంద్యల్ రురల్, పల్లె వెలుగు న్యూస్ 30 అక్టోబర్,**

స్థానిక నంద్యాల జిల్లాలోని బొమ్మల సత్రం ఫ్లైఓవర్ కింద ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహాన్ని టౌన్ ప్రాంతంలో ప్రజలందరికీ అనుకూలమైనటువంటి స్థలాన్ని పరిశీలించి పునరుపతిష్టించాలని కోరుచు నంద్యాల మైనార్టీ శాఖ మంత్రి %చీ ఎ ఱ%.ఫరూక్ కలవడం జరిగినది బొమ్మల సత్రం ఫ్లైఓవర్ బ్రిడ్జి కార్యక్రమం మొదలైనప్పటి నుంచి ఎంతోమంది నాయకులకు అధికారులకు విన్నవించుకున్నాను కూడా ఇంతవరకు ఎటువంటి ప్రయోజనము జరగలేదు అని



తెలియజేస్తూ మీ నాయకత్వంలో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రధాన కూడలిలో త్వరలోనే మార్చుటకు అధికారులకు ఉత్తర్వులు జారీ చేయాలని సమతా సైనిక్ దళ్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి అయినటువంటి ఆల్వకొండ.ప్రేమ్ కుమార్ మరియు జిల్లా సెక్రెటరీ డాక్టర్ మామిళ్ళ మనోజ్ కుమార్ కార్యదర్శి పార్శియపు సుభాష్ కలిసి మంత్రి విన్నవించడం జరిగినది

# డబ్బులు ఇస్తే ఉద్యోగాలు రావు

## పోటీ పరీక్షలు, ప్రతిభ ఆధారంగానే ప్రభుత్వ, ప్రవేట్ ఉద్యోగాలు వస్తాయి కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్

కర్నూలు పల్లె వెలుగు న్యూస్ బ్యూరో......... ఏ ప్రభుత్వ, ప్రవేట్ ఉద్యోగాలు కూడా మధ్యవర్తుల ద్వారా రావు. నిరుద్యోగ యువత దళారుల మాటలు నమ్మి, డబ్బులు ఇచ్చి, మోస పోవద్దు దళారాలు ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో ఆశ కలిగించి, నమ్మించి ... మోసాలు చేస్తారు జాగ్రత్త నిరుద్యోగ యువత ఇలాంటి మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి. ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మోసాలు చేస్తున్నారని పలువురు బాధితులు కర్నూల్ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ దృష్టికి వచ్చారు.

నిందితులపై చర్య లు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.

జిల్లా ప్రజలు , నిరుద్యోగ యువత ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ జరిగే మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో మంగళవారం విజ్ఞప్తి చేశారు. ఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రవేట్ ఉద్యోగాలు రిక్రూట్ మెంట్ నోటిఫికేషన్ ద్వారా పోటీ పరీక్షలు నిర్వహించి ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు ఇస్తాయన్నారు.

సాఫ్ట్ వేర్ జాబ్స్ , బ్యాంకులలో ఉద్యోగాలు , సచివాలయాలలో ఉద్యోగాలు , హెూంగార్డ్సు ఉద్యోగాలు , ఫుడ్ కార్పోరేషన్ లో ఉద్యోగాలంటూ పలు రకాల ఉద్యోగాల పేరుతో వివిధ రకాలుగా దళారులకు డబ్బులు ఇచ్చి మోసపోతూనే ఉన్నారన్నారు. ఏ ఉద్యోగం అయినా మధ్యవర్తుల ద్వారా రాదన్నారు. ఎవరైనా వచ్చి డబ్బులు ఇస్తే ఉద్యోగాలు ఇప్పిస్తామంటే అలాంటివి నమ్మిమోసపోవద్దన్నారు.

అమాయకులనే లక్ష్యంగా ఎంచుకుని ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి దళారులు మోసాలకు పాల్పడుతున్నారన్నారు.

ఎక్కడైనా ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి, డబ్బులు వసూలు చేసే వారి గురించిన సమాచారాన్ని స్థానిక పోలీసు స్టేషన్లో ముందుస్తుగా ఫిర్యాదు చేసి తెలియజేయాలన్నారు.

ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసే వారిపై కేసులు




నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఉద్యోగాల పేరుతో మోసపోతున్న ఫిర్యాదులు ఎక్కువగా అవుతున్నా కారణంగా జాగ్రత్తలు తీసుకోవాలని, అప్రమత్తంగా ఉండాలన్నారు.

ఉద్యోగాల పేరుతో దళారుల మాటలు నమ్మిమోసపోవద్దని, డబ్బులు ఇచ్చి నష్టపోవద్దని పోటీ పరీక్షలు, ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు వస్తాయని ఈ సంధర్బంగా కర్నూలు జిల్లా యువతకు, విద్యార్థులకు, జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ విజ్ఞప్తి చేశారు.

# నేర నివారణ,శాంతిభద్రతల పరిరక్షనే ధ్యేయంగా చర్యలు తీసుకోవాలి







## -ఆర్థికంగా నష్టపోయిన బాధితుడికి సత్వర న్యాయం చేయాలి -కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్

నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 29 .పల్లె వెలుగు న్యూస్ ):కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయం వద్దకు రాగానే జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా , అడిషనల్ ఎస్పీయుగంధర్ బాబు పూల మొక్కలతో స్వాగతం పలికారు. అనంతరం జిల్లా సాయుధ బలగాల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు నేడు జిల్లాలోని నాలుగు సబ్ డివిజన్ ల డిఎస్పీలు, సిఐలు, ఎస్సై లతో కర్నూలు రేంజ్ డాక్టర్ కోయ ప్రవీణ్ , నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంధర్బంగా కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో నంద్యాల,ఆత్మకూరు,డోన్,ఆళ్లగడ్డ సబ్ డివిజన్ లో దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న కేసుల గురించి సమీక్షించారు. సబ్ డివిజన్ ల వారీగా పోలీసుస్టేషన్ లలో కేసుల పెండింగ్ కు గల కారణాలను అడిగి తెలుసుకొని అందుబాటులోని సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దర్యాప్తు పూర్తి చేసి చార్జి షీట్ ఫైల్ చేయ్యలని ఆదేశించారు. నంద్యాల జిల్లాలోని ఫ్యాక్షన్ చరిత్ర కల్గిన గ్రామాలలో, పట్టణాలలో అల్లరి మూకలు, ఫ్యాక్షన్ చరిత్ర కలిగిన వారిపై నిఘా ఉంచి చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే ముందస్తుగా బైండోవర్ చేస్తూ వారి ప్రవర్తన పై నిఘా ఉంచాలన్నారు. ఎలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైతే రౌడీషీట్ లు నమోదు చేయాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ,నేర నివారణ దిశగా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. రాబరీ, డెకాయిటి మొదలగు గ్రేవ్ కేసుల పై దర్యాప్తులు పకడ్బందీగా ఉండి సాక్షాదారాలు నిరూపించి బాడితునికి న్యాయం జరిగేలా పోలీసు ప్రతిష్ట పెంచే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు . మహిళలపై జరిగే నేరాలు,ప్రాపర్టీ , ఛీటింగ్, కేసులలో ఫిర్యాదులు వస్తే వెంటనే స్పందించి బాదితునికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. సైబర్ ఫ్రాడ్స్ కేసులలో నిందితులను ట్రేస్ చేయాలన్నారు. నిందితుల బ్యాంకు ఖాతాలలోని నగదును సీజ్ చేయాలన్నారు. రికవరీ చేసిన మొత్తాన్ని బాధితులకు అందజేయాలన్నారు. వీటిపై డిఎస్పీ స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గ్రామాల ప్రజలతో సత్ససంబంధాలు పెంచుకోవాలన్నారు. మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ఘర్షణలు , గొడవలు జరగకుండా కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. పోలీసుస్టేషన్ లను పరిశు భ్రంగా ఉంచుకోవాలన్నారు. పోలీసుస్టేషన్ ఆశ్రయించే వారి పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. నాటుసారా కాసే వారి పై కేసులు నమోదు చేయాలన్నారు. బెల్లం అమ్మే వారి పై కూడా కేసులు నమోదు చేయాలన్నారు. జాతీయ రహదారులలో మలుపుల వద్ద రోడ్డు ప్రమాదాల నివారణకు, విపత్తు నిర్వహణల పై , పాఠశాల ఉపాధ్యాయులు, ఇతర శాఖల సమన్వయంతో పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ కర్నూలు రేంజ్ డిఐజి ఆదేశాలతో శాంతిభద్రతల పరిరక్షణకు,నేర నివారనకు గట్టి చర్యలు తీసుకుంటామన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహించకుండ అప్రమత్తంగా ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణ, నేర నివారణే ప్రథమ ధ్యేయంగా జిల్లా పోలీసు అధికారులు సిబ్బంది పనిచేయాలన్నారు. వారికి అప్పగించిన విధులలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారికి ప్రతిభ పురస్కారాలు అందజేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలియజేశారు. విధుల్లో సబ్ డివిజన్ ల వారీగా ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులకు , సిబ్బంది కి ప్రశంసా పత్రాలు , రివార్డులు జిల్లా ఎస్పీ అందజేశారు.

ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారి వివరాలు

నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా ,ఇన్స్పెక్టర్ సురేశ్ కుమార్ ,

శ్రీశైలం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు ,డోన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంతియాజ్ భాషా ,ఆర్మూడు రిజర్వ్ ఇన్స్పెక్టర్ మంజునాథ్

ఫింగర్ ప్రింట్ సబ్ ఇన్స్పెక్టర్ భరత్,దాదాపీరా కానిస్టేబుల్ శ్రీనివాసులు హెడ్ కానిస్టేబుల్ ఇబ్రహీం కానిస్టేబుల్ వెంకటేష్ , స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ శాంతిరెడ్డి మల్లికార్జున ,

డోన్ రూరల్ కానిస్టేబుల్ సురేష్ టౌన్ కానిస్టేబుల్ హరి , అవుకు కానిస్టేబుల్ జిలాని నందికొట్కూరు కానిస్టేబుల్ చిన్న చెన్నయ్య పరశురాముడు

మొదలగు వారికి అప్పగించిన విధులలో ఉత్తమ ప్రతిభ కనపరచినందుకుగాను కర్నూల్ రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ కుమార్ జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా చేతులమీదుగా ప్రశంసా పత్రాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కర్నూలు రేంజ్ డీఐజీ , జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు డిఎస్పీలు రామాంజినాయక్ , శ్రీనివాసులు ,రవికుమార్ ,డి.ఎస్.పి శ్రీనివాసులు ,ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# గ్రామ పట్టణాలలో విఓఎ లపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి




బేతంచెర్ల అక్టోబర్ 29 పల్లె వెలుగు న్యూస్

బేతంచెర్ల మండలంలో వివో ఏలపై అక్రమ తొలగింపులు రాజకీయ నాయకుల వేధింపులు ఆపాలని స్థానిక పట్టణం సిఐటియు కార్యాలయం నుండి వెలుగు కార్యాలయం వరకు విఓఎల మండల కార్యదర్శి వెంకట రమణ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వై ఎల్లయ్య హాజరై మాట్లాడుతూ వివో ఏలు గత 20 సంవత్సరాల నుండి గ్రామాలలో అనేక గ్రూపులు తయారు చేస్తే,ఈకాలంలో మండలంలో ఉండబడే రాజకీయ నాయకు లు,పాత వాళ్లను తొలగిం చి,టిడిపి అనుకూల మైన వారిని తీసుకోవాలని మండల అధికారులకు హుకుం జారీ చేస్తున్నారని అన్నారు. ఎప్పుడు లేని విధంగా ఇప్పుడు మండలంలో అందర్నీ తొలగించే విధంగా మండల నాయకులు, కొత్త విధానం తీసుకు వస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదా న్నారు. అధికారులు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా వారిని తొలగించాలని రాజకీయ నాయకులు ప్రయత్నం చేస్తున్నారని, గ్రామాలలో గ్రూప్ లీడర్లతో బలవంతంగా సంతకాలు చేయించి వారిని తొలగించే ప్రయత్నం చేస్తున్నారని, అలా చేస్తే వెలుగు కార్యాలయాన్ని ముట్టడిస్తామని సిఐటియు,విఓఎలు అధికారులను హెచ్చరించారు. గ్రామాలలో పాత వివోఎలనే కొనసాగించాలని, లేనిపక్షంలో సిఐటియు



ఆధ్వర్యంలోపోరాటాలు చేసి సాధించుకుంటామని తెలిపారు. అనంతరం ఏపీఎం మధు సుదర్శన్ గౌడ్ కు సిఐటియు నాయకులు, వివో ఏలు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివోఏ లు మహాలక్ష్మి, ఎల్లయ్య, శంకర్, విజయశాంతి, అమీనాభి, లక్ష్మన్న, రామాంజనేయులు ,వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుడు కొండయ్య కుటుంబాన్ని పరామర్శించిన గ్రామీణ వైద్యులు

నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 29 . పల్లె వెలుగు న్యూస్ ):గ్రామీణ వైద్యుడు కొండయ్య కుటుంబాన్ని గ్రామీణ వైద్యుల జిల్లా అధ్యక్షులు రొక్కం నాగేశ్వరర రెడ్డి పరామర్శించారు. బెలుం గ్రామంలో ప్రాక్టీస్ చేస్తూ ఇటీవల హత్యగావింపబడిన మన గ్రామీణ వైద్య మిత్రుడు కొండయ్య స్వగ్రామం సుంకేసుల లో కొండయ్య భార్య మరియు వారి తల్లిదండ్రులను వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రొక్కం నాగేశ్వరరెడ్డి, ఉపాధ్యక్షులు బాలు, నంద్యాల పట్టణ అధ్యక్షులు శ్రీనివాసులు, జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్బరాయుడు. ఈ కార్యక్రమంలో అవుకు మండలం కార్యదర్శి జయరాముడు, సింగవరం ఆంధ్రయ్య, బెలుం వీరేష్, ఆకుమల్ల రాము, చెన్నయ్య మరియు చుట్టుపక్కల



గ్రామాల లోని గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.



# కర్నూలు నియోజకవర్గ ఓటర్ల జాబితా ప్రచురణ



కర్నూలు పల్లె వెలుగు న్యూస్ బ్యూరో.. స్పెషల్ సమ్మరీ రివిజన్ - 2025 లో భాగంగా కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన సమగ్ర ముసాయిదా ఓటర్ల జాబితాను అధికారులు ప్రచురించారు. మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు, తహశీల్దార్ ఇ.వెంకటలక్ష్మి ముసాయిదాను ప్రచురించి, రాజకీయ పార్టీల ప్రతినిధులకు ముసాయిదా ప్రతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆర్.ఓ. రవీంద్ర బాబు మాట్లాడుతూ వచ్చే నెల 28వ తేదీ వరకు దరఖాస్తులు, అభ్యంతరాలు స్వీకరణ ప్రక్రియ జరుగుతుందని, పేరు, చిరునామా వివరాల మార్పులు, జాబితాలో పేరు తొలగింపుకు కేంద్ర ఎన్నికల సంఘం అవకాశం కల్పించిందన్నారు. ఈ సేవలను స్థానిక బిఎల్ఓను సంప్రదించి, ప్రజలు ఉపయోగించుకోగలరని ఆర్ఓ కోరారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ సుబ్బన్న, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



# క్రీడాకారులను సన్మానించిన ప్రధానోపాధ్యాయులు వీర రాఘవయ్య







ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 29 పల్లె వెలుగు న్యూస్ 68 ఎస్ జి ఎఫ్ సైక్లింగ్ రాష్ట్రస్థాయి పోటీలు కృష్ణాజిల్లా నున్నాలో 26,27, 28 తేదీలలో నిర్వహించారు. కర్నూల్ జిల్లా సైక్లింగ్ జట్టులో ఆళ్లగడ్డ వైపిపిఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు అండర్ 17 బాలికల విభాగంలో ఎం అనిత తృతీయ స్థానం సాధించడం జరిగింది. బాలుర విభాగంలో ఎస్.కె మాలిక్ తృతీయ స్థానము సాధించి తమ సత్తా చాటారు . మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో క్రీడాకారులను పాఠశాల పూర్వ విద్యార్థి రిటైర్డ్ జడ్జి శివ ప్రసాద్ క్రీడాకారులను అభినందించారు, ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో క్రీడాకారులకు ఏదైనా సహాయం చేయడానికి తన సహకారం ఉంటుందని తెలిపారు. హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు వీర రాఘవయ్య క్రీడాకారులను కే అనిత ఎస్కే మాలిక్ ను అభినందించారు, ఎంపిక అయిన క్రీడాకారులకు మెడల్స్ ప్రధానం చేసి ఘనంగా సన్మానించారు ,ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు యు వి శేషారెడ్డి, బాబు, అబ్దుల్ రహీం మరియు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ప్రభాకర్ పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయుని బృందం క్రీడాకారులను అభినందించారు.

# దేవుని సేవలోనే సంతృప్తి



పల్లె వెలుగు న్యూస్ అక్టోబర్ : 29 డోన్ సీఎస్ఐ చర్చికి నంద్యాల డయాసిస్ బిషప్ ఉత్తర్వులతో మేకల రాజేంద్ర బాబు డీనరీ చైర్మన్ గా డోన్ కు సేవ చేయుటకు సంఘ కాపరిగావచ్చినారు వీరు గత అనేక సంవత్సరాల కిందట నుంచి నంద్యాల డయాసిస్ లో పనిచేస్తూ అనేక సంఘాలు తిరుగుతూ గొప్ప సేవ చేసి ఉన్నారు మేకల రాజేంద్ర మంచి వక్త వీరు చెప్పే దేవుని వాక్యాన్ని విన్న వారు అనేక మంది రక్షణ మార్గంలో నడిచి ఉన్నారు. బాబు వాక్యము ద్వారా ప్రార్థన ద్వారా కుటుంబాలు ఆశీర్వదించబడి ఉన్నాయి. ఎటువంటి హృదయాన్నైనా కరిగించే విధంగా వాక్యాన్ని చెప్పగల నైపుణ్యం కలిగిన వారు వీరు డోన్ సంఘానికి రావడం సంఘమంతా సంతోషపడుతున్నారు ఎం సామెల్ లా%శీ%బట్ మేకల రాజేంద్ర ఇద్దరు కలిసి డోన్ సిఎస్ఐ సంఘ కాపరులుగా విధులు నిర్వహిస్తున్నారు నూతనంగా వచ్చిన డీనరీ చైర్మన్ మేకల రాజేంద్ర ని ఎం సామెల్ లా%శీ% బట్ ఆధ్వర్యంలో శాలువా కప్పి పూలమాలలు వేసి దంపతుల ఇద్దరినీ సంఘ సెకరెటరీ కాకాని మరియా దాస్. ట్రెజరర్ విజయ రాణి. కమిటీ సభ్యులు జాన ప్రభాకర్. జీవన్ కుమార్. హేన్డ్రిపాల్. వేదరత్నకుమారి. మాలతి. హైమావతి. మరియు సంఘము పాల్గొన్నారు.

# తల్లితండ్రులను చూసుకోవడం మన బాధ్యత



పల్లె వెలుగు న్యూస్ అక్టోబర్ : 29

మనల్ని కని పెంచి పెద్ద చేసిన తల్లితండ్రులు వృద్ధాప్యంలో ఉన్నప్పుడు వారిని చూసుకోవడం మన ధర్మమని స్ఫూర్తి సంస్థ అధ్యక్షుడు స్ఫూర్తి మధు అన్నారు. డోన్ మార్కెట్ యార్డ్ ప్రాంతాల్లో గత కొంతకాలంగా ఆహారం, నిద్ర లేక అత్యంత దయనీయ స్థితిలో ఉన్నటువంటి అనంతమ్మ అనే వృద్ధురాలిని గుర్తించిన స్ఫూర్తి టీమ్ వృద్ధురాలికి సపర్యలు చేసి ఆమె సంరక్షణ నిమిత్తం అనంతపురం పక్కన గల ఆశ్రయ వృద్ధాశ్రమంలో చేర్చడం జరిగింది. అనంతమ్మ కుటుంబ వివరాలు చెప్పాడానికి నిరాకరిస్తుందని, ఆమె కుటుంబ సభ్యులు ఎవరైనా వస్తే ఆమెను అప్పగిస్తామని స్ఫూర్తి సభ్యులు తెలిపారు. వృద్ధురాలికి ఆశ్రయం కల్పించిన ఆశ్రయ నిర్వాహకులు క్రిష్ణారెడ్డి, దేవి దంపతులకు, అవ్వను ఆశ్రమం చేర్చేందుకు సాయం చేసిన కిక్ సుధాకర్ రెడ్డి, సీమ సుబ్బారెడ్డి లకు స్ఫూర్తి సభ్యులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో స్ఫూర్తి సభ్యులు భాస్కర్, నారాయణ స్వామి, శివయ్య తదితరులు పాల్గొన్నారు.





# ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందిచడమే లక్ష్యం

## -మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

**బనగానపల్లె. అక్టోబర్ 29 .పల్లె వెలుగు న్యూస్** రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు శాఖా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి చొరవతో అవుకు మెట్ట మినరల్ వాటర్ ప్లాంట్ కు మోక్షం కలిగింది. మంగళవారం బనగానపల్లె పట్టణంలోని అవుకు మెట్టలో నిరుపయోగంగా మారిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను మంత్రి పరిశీలించారు. బనగానపల్లె పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలనే సంకల్పంతో గతంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి స్వీయ సౌజన్యంతో ఈ ప్లాంట్ ను నిర్మించడం జరిగింది. అయితే ఈ వాటర్ ప్లాంట్ వైసీపీ పాలకుల కక్ష పూరిత రాజకీయాలతో నాడు నిరుపయోగంగా మారిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఈ వాటర్ ప్లాంట్ పునరుద్ధరణకు అవసరమైన మరమ్మతులు చేసి తిరిగి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావడం జరుగుతుందని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే వాటర్ ప్లాంట్ సమీపంలో ఉన్న డ్రైనేజీ కాల్వను పరిశుభ్రంగా ఉంచాలని స్థానిక అధికారులకు మంత్రి సూచించారు.లి



# రాష్ట్ర ప్రభుత్వం తరపున ట్రాన్స్ జెండర్ లకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తాం

### అర్హులైన ప్రతి ఒక్కరికీ ట్రాన్స్ జెండర్ పెన్షన్ అందించే విధంగా చర్యలు చేపట్టండి

### ట్రాన్స్ జెండర్ కార్డులతో పాటు ప్రతి ఒక్కరికీ ఆరోగ్య శ్రీ కార్డు, ఆధార్ కార్డు, ఓటర్ కార్డు అందించేందుకు చర్యలు తీసుకోవాలి

### ట్రాన్స్ జెండర్ లకు నైపుణ్య శిక్షణలను ఇప్పించే విధంగా చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





**కర్నూలు, పల్లె వెలుగు న్యూస్ బ్యూరో......**రాష్ట్ర ప్రభుత్వం తరపున ట్రాన్స్ జెండర్ లకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు..

మంగళవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ట్రాన్స్ జెండర్ ల కు నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో కలెక్టర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ట్రాన్స్ జెండర్లు అందరికీ ట్రాన్స్ జెండర్ కార్డులతో పాటు అర్హులైన వారందరికీ ఆరోగ్య శ్రీ కార్డు, ఆధార్ కార్డు, ఓటర్ కార్డు అందించేలా చర్యలు తీసుకోవాలని చూసుకోవాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు..

ట్రాన్స్ జెండర్ లలో నైపుణ్యత కలిగి ఉన్నవారికి సొంతంగా వ్యాపారం చేసేందుకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లీడ్ బ్యాంక్ మేనేజర్, వివిధ కార్పొరేషన్ల అధికారులను ఆదేశించారు..

ట్రాన్స్ జెండర్లలో ఆసక్తి ఉన్న వారికి టైలరింగ్, ఎలక్ట్రిసిటీ, సాఫ్ట్ స్కిల్స్ తదితర నైపుణ్య సంబంధిత అంశాల్లో శిక్షణను ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్కిల్ డెవలప్మెంట్ అధికారిని ఆదేశించారు..

జిల్లాలో ఉన్నటువంటి 660 ట్రాన్స్ జెండర్ ల విద్యార్హత, వారు చేస్తున్న పని వివరాలకు సంబంధించిన డేటా రిపోర్ట్ తయారు చేయాలని, తద్వారా జాబ్ మేళాలు నిర్వహించిన సమయంలో వారికి సమాచారం ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకునేందుకు వీలవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు..

జిల్లాలో ట్రాన్స్ జెండర్ లు ఎంతమంది ఉన్నారనే వివరాలను సేకరించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం నుండి లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. అలాగే ఆసక్తి ఉన్న వారిని స్వయం సహాయక సంఘాలలో చేరే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఆర్డిఎ పిడి ని ఆదేశించారు..

ట్రాన్స్ జెండర్లకు హార్మోన్ల అసమతుల్యత, మానసిక సమస్యల వంటి ఆరోగ్య సమస్యలకు వైద్య సహాయం %ఖ% దించేందుకు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్, డీఎంహెచ్వో గైడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు..

జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్ లను ఎవరైనా వేధించినా, దుర్భాషలాడినా పోలీస్ స్టేషన్లకు ఏ సమయంలో వచ్చి ఫిర్యాదు చేసినా న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు..

కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డా.ప్రభాకర్ రెడ్డి, డీఎంహెచ్వో డా.భాస్కర్, విభిన్న ప్రతిభావంతుల సహాయ సంచాలకులు రయిస్ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు..

# ఎమ్మార్పీఎస్ నాయకులకు మాతృ వియోగం నివాళి అర్పించిన నేతలు.



**నందికొట్కూరు అక్టోబర్ 29 పల్లె వెలుగు న్యూస్** ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మందకృష్ణ నాయకత్వంలో ఏబిసిడి వర్గీకరణ సాధనకై చేసిన ఉద్యమ పాదయాత్రలో నాయకులకు కార్యకర్తలకు భోజనాలు వడ్డించి సహాయపడిన ఎంతోమంది మాతృమూర్తుల సేవలు మరువలేనివని , అలాంటి తల్లుల సేవలు ఉద్యమంలో కొనియాడ తగినవని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు నందికొట్కూరు మండల ఇన్చార్జ్ కె.వి.రమణ మాదిగ అన్నారు. మంగళవారం నందికొట్కూరు నియోజకవర్గం పరిధిలోని వివిధ మండలాల్లో ని లక్ష్మాపురం గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పగడం రాఘవయ్య నాగటూరు గ్రామానికి చెందిన సగ్గేల వెంకటేశ్వర్లు ల వారి మాతృమూర్తులు అనారోగ్య కారణాలతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు నందికొట్కూరు మండలం ఇన్చార్జ్ కె.వి రమణ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ప్రేమ్ రాజ్ మాదిగ, విజ్జి మాదిగ, మరియు టిడిపి నాయకులు నిమ్మకాయల మోహన్, కళాకర్, తెలుగు యువత నాయకులు ప్రేమ్ కుమార్ తదితరులు ఆయా గ్రామాల్లో ఎంఆర్పిఎస్ నాయకుల కుటుంబాల వద్దకు చేరుకొని వారి తల్లుల పార్థివ దేహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయాగ్రామాల ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.







# పోలీసులకు పదోన్నతులతోనే గుర్తింపు, ఉత్సాహం

### కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్

### 11 మంది ఎఎస్సైల కు ఎస్సైలుగా పదోన్నతులు.

**కర్నూలు పల్లె వెలుగు న్యూన బ్యూరో...**రాయలసీమ రేంజ్ లోని అనంతపురం జిల్లాకు చెందిన 4 గురికి , సత్యసాయి జిల్లా కు చెందిన 7 మంది ఎఎస్సైలకు ఎస్సైలుగా పదోన్నతులు రావడం జరిగింది.

ఈ సంధర్బంగా మంగళవారం కర్నూలు రేంజ్ డిఐజి కార్యాలయంలో పదోన్నతులు పొందిన ఎస్సైలు కర్నూలు రేంజ్ డిఐజి ని మర్యాదపూర్వకంగా కలిశారు. పదోన్నతులు రావడం అభినందనీయమని , మిగిలిన సర్వీసును కూడా రిమార్కు లేకుండా పూర్తి చేయాలని , విధులలో మంచి ప్రతిభ కనబరచి మరిన్ని పదోన్నతులు పొందాలని ఎస్సైలకు కర్నూలు రేంజ్ డిఐజి శ్రీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ గారు సూచించారు. వీరందరూ 1990 బ్యాచ్ కు చెందిన వారు. ఈ కార్యక్రమంలో డిఐజి మేనేజర్ విజయరాజు ఉన్నారు.

# లిఫ్ట్ ద్వారా సాగు నీరు ఇవ్వాలి... సీపీఎం

### -విశ్రాంతభనానికి స్థలం కేటాయించాలి... సీపీఐ

### -నీటి ముంపు నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలి. నీటిముంపు నిరుద్యోగుల సంఘం



**కొత్తపల్లి: అక్టోబర్ 29పల్లె వెలుగు న్యూస్** మండలంలోని లిఫ్ట్ ద్వారా ప్రతి ఎకారాకు సాగునీరు ఇవ్వాలని, హమాలీలకు విశ్రాంతభనం కోసం స్థలం, భవననిర్మాణం చేయాలని, మండలంలోని నీటిముంపు నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని సీపీఎం నాయకులు స్వాములు, సీపీఐ మండల కార్యదర్శి వెంకటశివుడు, నీటిముంపు నిరుద్యోగుల సంఘం నాయకుడు బొల్లు ప్రసాద్ బాబు యాదవ్ల డిమాండ్ చేశారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే జయసూర్యకు వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని మెట్ట భూములకు లిఫ్ట్ ద్వారా సాగు నీరు ఇవ్వాలన్నారు. నాగంపల్లి, జడ్డువారి పల్లె గ్రామాల వద్ద కొత్తలిఫ్టు ఏర్పాటు చేసి ఎదురుపాడు, కొక్కెరంచ, నందికుంట, దుద్యాల, కొత్తపల్లి, బావాపురం, లింగాపురం గ్రామాల పొలాలకు సాగు ఇవ్వాలన్నారు. అదేవిధంగా శివపురం, గోకవరం సమీపంలోని లోలేవల్ బ్రిడ్జీలపై హైలెవల్ వంతెనలు నిర్మాణం చేయాలని కోరారు. అదేవిధంగా మండలంలోని అన్ని చెరువులను లిఫ్ట్ ద్వార నింపాలన్నారు. మండలంలోని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వ సబ్సీడీ బియ్యం, సహకార సంఘం, రైతుభరోసా కేంద్రాలకు, మనగ్రోమర్ సెంటర్ల నందు ఎరువులు, గ్రామాలలో రైతులకు చెందిన ధాన్యాన్ని లోడింగ్, అన్లోడింగ్ చేస్తూ జీవనం సాగిస్తున్న హమాలీలకు విశ్రాంత భవనం లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. భవనిర్మాణం చేయాలన్నారు. మండలంలో సుమారు 200 లకు పైగా నీటి ముంపు నిరుద్యోగులు భూములు కోల్పోయి ఉద్యోగాలురాక నేటికి నిరుద్యోగుల ఉన్నారని వారిని ప్రభుత్వమే ఆదుకోవాలని ఎమ్మెల్యేకు తెలిపారు. స్పందించిన ఆయన వెంటనే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెల్లి పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన...



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 29 పల్లె వెలుగు న్యూస్** ఆళ్లగడ్డ పట్టణంలోని జె.కె ఆయుర్వేదిక్ స్టోర్స్ ప్రాంగణంలో జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం నిర్వహించిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో ఆయుర్వేద వైద్య నిపుణులు పాల్గొని పెద్ద సంఖ్యలో రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. రిటైర్డ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సీతా కళ్యాణి ఆధ్వర్యంలో ధన్వంతరి చిత్రపటానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సీతా కళ్యాణి మీడియాతో మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యంలో నయం కాని జబ్బులు అంటూ లేవని తెలిపారు. పురాతన వైద్యమైన ఆయుర్వేద వైద్యానికి నేడు విశేషాలు నిలదీస్తున్నదని ఈ మందుల వాడటం ద్వారా ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆయుర్వేదిక్ మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ పద్మనాభ రెడ్డి, డాక్టర్ అఖిల , జే .కే ఆయుర్వేదిక్ స్టోర్స్ ప్రొప్రైటర్ జాకీర్ హుస్సేన్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నగర ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### - చైర్మన్ చలం రెడ్డి.



**బేతంచెర్ల అక్టోబర్ 29 పల్లె వెలుగు న్యూస్** బేతంచెర్ల పట్టణం నగర పంచాయితి కార్యాలయం నందు నగర పంచాయితి చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి అధ్యక్షతన మంగళవారం బేతంచెర్ల పట్టణ సర్వ సభ్య సమావేశం జరిగింది. కమిషనర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో నగర పంచాయితి సిబ్బంది వార్డు కౌన్సిలర్లతో సర్వ సభ్య సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా నగర ప్రజల సమస్యలను వార్డు కౌన్సిలర్లు సభ దృష్టికి తీసుకు వచ్చారు. గత సమావేశంలో తీర్మానించిన పనులు అగుత్రాగునీటి సమస్యలు, సీసీ రోడ్లు, విద్యుత్ స్థంబాల ఏర్పాటు, డ్రైనేజ్ కాలువల ఏర్పాటు, కాలువలను శుభ్రం చేయుట మొదలగు సమస్యలపై చర్చించారు. ఫై సమస్యలపై అధికారులు దృష్టి పెట్టి ప్రజావసరాల పనులను వెంటనే చేపట్టాలని చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి అధికారులను ఆదేశించారు. పట్టణం లోని ప్రజా వసర పనులు అమలు చేయుటకు అధికార యంత్రాంగం సమిష్టిగా పని చేయాలని కమిషనర్ హరిప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు విజయలక్ష్మి, నంద్యాల కుమారి,రామాంజనేయులు, ఇబ్రహీం,మధు తదితర వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.



# మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్



**జూపాడుబంగ్లా 29 పల్లె వెలుగు న్యూస్** మండలం పరిధిలోని తరిగోపుల గ్రామం దగ్గర మంగళవారం ఎక్సైజ్అధికారులు జరిపిన దాడుల్లో మద్దిలేటి(42) మద్యము అమ్ముతుండగా అతని దగ్గర 12 మద్యం బాటిళ్లును స్వాధీనం చేసుకొని ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈసందర్భంగా ఎక్సైజ్ సిఐ రామాంజనేయులు మాట్లాడుతూ నిబంధనలను అతిక్రమించి ఎవరైనా మద్యం సరఫరా చేసిన అమ్మిన కట్టిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఈ దాడులు జరపడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఎస్సైజప్రుల్లా, కానిస్టేబుల్ శంకర్ నాయక్, కానిస్టేబుల్ సుధీర్, మధు ప్రసాదు, సంధ్యారాణి, పాల్గొన్నారు.

# మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

**పాములపాడు అక్టోబర్ 29 పల్లె వెలుగు న్యూస్** మండల పరిధిలోని వాడాల గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేష్ బాబు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వసనీయ సమాచారం మేరకు వాడాల గ్రామంలో 6 బాలప్ప గారి రామకృష్ణుడు అనే వ్యక్తి తన ఇంటి వద్ద అక్రమ మద్యం అమ్ముతున్నట్లు సమాచారం తెలుసుకొని అతని దగ్గర నుండి 21 మద్యం బాటిల్ను స్వాధీనం చేసుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు



# ఇంటి స్థలాలు సాధించేలా అర్హులైన లబ్ధిదారులతో సచివాలయ స్థాయిలో వినతిపత్రాలు

## రాయికి పై శనగ మినుము విత్తనాలు,




**ఆత్మకూరు అక్టోబర్ 29 పల్లె వెలుగు న్యూస్** మినుము శనగ పంటలను సాగు చేయాలనుకునే రైతులు రాయితీ ద్వారా అందించే విత్తనాలను పొందాలని మండల వ్యవసాయ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు, మంగళవారం మండలంలోని ఇందిరేశ్వరం,పిన్నాపురం, గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారులు నిర్వహించారు, ఈ సందర్భంగా వరి మినుము పంటలను పకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేస్తే లాభసాటిగా ఉంటుందని వివరించడం జరిగిందన్నారు, ప్రస్తుతం పంటలకు రసాయనాలను అధికంగా వినియోగించి సాగు చేస్తున్నారని దీనివల్ల పంట దిగుబడి తగ్గడమే కాక జ్ఞానత భూసారం తగ్గుతుందని అన్నారు, మినుము విబి ఎన్ .. 8 చిరు సంచులను 100% రాయితీతో పప్పు శనగ విత్తనాలను 25% రాయితీపై ఇవ్వడం జరుగుతుందన్నారు, కావాల్సిన రైతులు తగిన జిరాక్స్ కాపీలతో ఆయా గ్రామంలోని ఆర్ బి కే లలో పొందవచ్చునితెలిపామన్నారు, ఈ కార్యక్రమంలో చేరికల్చర్ అధికారి ఆర్ ఎస్ కె సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు,

## ప్రజాస్వామ్యానికి ఆద్యుడు దశరధుడు

**-డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే**

**-ఘనంగా ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు**



**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 29 పల్లె వెలుగు న్యూస్** పజాస్వామ్యానికి ఆద్యుడు దశరథ మహారాజని, ప్రజల యొక్క ఆకాంక్ష మేరకే శ్రీరాముడిని పట్టాభిషిక్తుడిని చేయ సంకల్పించిన ప్రజాస్వామ్య వాది దశరథమహారాజని, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో దొర్నిపాడు మండలం, భాగ్యనగరం గ్రామంలో వెలసిన శ్రీ రామాలయం నందు ఏర్పాటు చేసిన నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమాల ప్రారంభోత్సవ సందర్భంగా వారు ప్రారంభోపన్యాసం చేశారు. శ్రీమద్రామాయణం ఉన్నంత వరకే ఈ ప్రపంచం ఆదర్శవంతమైన జీవన మార్గాన్ని అవలంబిస్తుందని వారు అన్నారు. కార్యక్రమంలో వి. రామ సుబ్బారెడ్డి ప్రవచనం చేశారు. ఈ కార్యక్రమంలో తితిదే ధర్మ ప్రచార మండలి సభ్యులు టి. వి. వీరాంజనేయ రావు, ఆలయ ధర్మకర్త వీరగంధం బ్రహ్మయ్య, గోపాల కృష్ణయ్య, భాష, నరసింహ, వేణు గోపాల్ రెడ్డితో పాటు భజన మండలి సభ్యులు, భక్తి సమాజం సభ్యులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలి-ఎంపీడీవో



**పాములపాడు అక్టోబర్ 29 పల్లె వెలుగు న్యూస్** మండలంలోని సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు మంగళవారం మండల పరిధిలోని తుమ్మలూరు రుద్రవరం తదితర గ్రామాల సచివాలయాలను ఆకస్మికతనికి నిర్వహించి రిజిస్టర్ తదితర అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించి సిబ్బందికి పలు సూచనలను చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని కోరారు

## సేవా కార్యక్రమంలో ఆవోపా ముందుంటుంది

**అవోపా ఆధ్వర్యంలో కుర్చీలు పుస్తకాలు పంపిణీ**



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 29 పల్లె వెలుగు న్యూస్** సేవా కార్యక్రమాలలో ఆవోపా ముందుంటుందని వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కసెట్టి ప్రభాకర్ రావు వృద్ధాప్యసేవా నిధి చైర్మన్ పోలేపల్లి సత్యనారాయణ అన్నారు మంగళవారం ఆళ్లగడ్డ మండలం బత్తులూరు గ్రామంలో పోలేపల్లి సత్యనారాయణ సుబ్బ లక్ష్మమ్మ దంపతుల కుమారుడు పోలేపల్లి నాగేంద్ర జ్ఞాపకార్థం బత్తలూరు గ్రామంలోని ఎంపీపీ పాఠశాలల మరియు స్పెషల్ పాఠశాలలో 100మంది విద్యార్థులకు 7 వేలు రూపాయలు విలువచేసే విద్యా సామాగ్రి 3 వేలు విలువ చేసే 5 కుర్చీలు పాఠశాలలకు అందజేశారు. ఈ సందర్భంగా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రభాకర్ రావు మాట్లాడుతూ పోలేపల్లి సత్యనారాయణ వారి కుమారుడు నాగేంద్ర జ్ఞాపకార్థం గ్రామంలోని పాఠశాలలకు కుర్చీలను పుస్తకాలు వగైరా వాటిని అందజేశామని సేవా కార్యక్రమాలలో ఆళ్లగడ్డ ఆవోపా ముందుందని తెలిపారు పోలేపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించామని రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని దాతలు కూడా ముందుకు రావాలని ఆయన కోరారు సేవా కార్యక్రమంలో ఆవోపా ముందు ఉండడం అదృష్టమని సంఘం మహిళా విభాగ్ అధ్యక్షురాలు కే సుజాత అన్నారు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీ వాణి హేమ స్వరూప రాణి మాట్లాడుతూ బత్తలూరు గ్రామంలో పాఠశాలలోని విద్యార్థులకు కుర్చీలు పాఠ్యపుస్తకాలు పెన్నులు నోటుబుక్కులు పంపిణీ చేయడం మంచి పరిణామమని ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేయాలని సంఘం సభ్యులు అందర్నీ ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో రవి నాయక్ విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

**- ప్రజా సమస్యలపై రాజులేని పోరాటాలకు సిద్ధం కండి**

**- కార్యకర్తలు ప్రజలతో మమేకం కావాలి**

**- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరావు**




**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 29 . పల్లె వెలుగు న్యూస** :ఇంటి స్థలాలు సాధించేలా అర్హులైన లబ్ధిదారులతో సచివాలయ స్థాయిలో వినతిపత్రాలివ్వాలని, ప్రజా సమస్యలపై రాజిలేని పోరాటాలకు సిద్ధం కండని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరావు సిపిఐ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నంద్యాల జిల్లా కౌన్సిల్ సమావేశం సిపిఐ నంద్యాల పట్టణ కార్యదర్శి ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరావు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరావు మాట్లాడుతూ సీపీఐ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, రానున్న రోజుల్లో జరగబోయే సిపిఐ శత జయంతి ఉత్సవాల జయప్రదం కోసం అందరు పనిచేయాలని, రానున్న రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ పార్టీని గ్రామీణ స్థాయి నుండి బలోపేతం చేయాలన్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలకు దీటుగా సిపిఐ పార్టీని కూడా తీర్చిదిద్దాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. అధికార, ప్రతిపక్ష పార్టీలకు దీటుగా సిపిఐ పార్టీ ఉండేలా నిర్మాణం పెంచుకోవాలన్నారు. పార్టీ శాఖలను, ప్రజా సంఘాలను జిల్లా వ్యాప్తంగా విస్తృత పరిచేందుకు కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని అనుసరించి పట్టణానికి రెండు సెట్లు, గ్రామాల్లో మూడు ఇవ్వాలని నవంబర్ 18 వ తేదీన సచివాలయ స్థాయిలో అర్హత కలిగిన పేదలతో అర్జీలిచ్చే ఆందోళనలు చేపట్టాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు రామాంజనేయులు మాట్లాడుతూ ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీలను అమలు చేసేలా సిపిఐ పార్టీ శ్రేణులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. గతంలో చంద్రబాబు కట్టించిన టిడ్ కో గృహాలు తక్షణమే లబ్ధిదారులకు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు.టిడ్కో గృహాలలో మౌలిక సదుపాయాలు కల్పించి ప్రజలకు అవి అందజేసేలా సిపిఐ పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు.సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు మాట్లాడుతూ

డిసెంబర్ 26 నాటికి సిపిఐ శత వసంతాల వేడుకలు చేసుకుంటుందని, అందుకు పార్టీ శ్రేణులు శతవసంతాలను ఘనంగా జరిగేలా కృషి చేయాలన్నారు. బలమైన పార్టీ నిర్మాణమే తక్షణ కర్తవ్యంగా సిపిఐ నాయకులు, కార్యకర్తలు భావించాలన్నారు.

ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు జిల్లా కార్యదర్శి నివేదికను ప్రవేశ పెట్టారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, ఏఐటీయూసి జిల్లా కార్యదర్శి పి సుంకయ్య, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కే. రాధాకృష్ణ, ఆంధ్రప్రదేశ్ రైతు సంగం జిల్లా కార్యదర్శి జి. సోమన్న, ఏఐవైఫ్ జిల్లా కార్యదర్శి జి. నాగరాముడు, ఏఐయస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఏ ధనుంజజయుడు, ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి మోట రాముడు, జిల్లా సమితి సభ్యులు సంజీవులు, రమేష్ బాబు, సుబ్బారెడ్డి, సామెల్, హరినాథ్, డి. శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, వై భార్గవ్, బాలకృష్ణ, ప్రతాప్, నరసింహులు, నారాయణ, జిలాని బాషా, ఆళ్లగడ్డ తాలూకా కార్యదర్శి కే భాస్కర్

తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామలక్ష్మణ హనుమత్ సమేత త్యాగరాజ స్వామి" దేవస్థానం నందు ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు



**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 29 . పల్లె వెలుగు న్యూస్** నంద్యాల పట్టణంలోని "శ్రీ సీతారామలక్ష్మణ హనుమత్ సమేత త్యాగరాజ స్వామి" దేవస్థానం నందు ఘనంగా నిర్వహించిన ధన్వంతరి జయంతి వేడుకలు. శ్రీ సీతారామ లక్ష్మణ హనుమాన్ సమేత త్యాగరాజస్వామి దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్, రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ఊడు మల్పురం మల్లుగాళ్ల సుబ్బరాయుడు, ఊడుమాల్పురం మళ్ళుగాళ్ల విజయలక్ష్మి వారి ఆధ్వర్యంలో ధన్వంతరి జయంతి సందర్భంగా ధన్వంతరి స్వామికి అభిషేకం, అర్చనలు, హెూమ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లుగాళ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ ధన్వంతరి గురించి ఇప్పటితరంలో చాలా మందికి తెలియదని, ఈ ధన్వంతరి ప్రస్తావన మన ప్రాచీన గ్రంథాల్లో, ధార్మిక ప్రచారాల్లో, వ్యావహారిక కథలతో పాటు అనేక సందర్భాల్లో వినిపిస్తుంది. హిందూ మత విశ్వాసాల ప్రకారం, ధన్వంతరి అంటే ఆరోగ్య దేవత. సాగర మథనం తర్వాత ధన్వంతరి స్వామి ఒక చేతిలో అమృత భాండాన్ని, మరో చేతిలో శంఖాన్ని, ఇంకో చేతిలో చక్రాన్ని, ఇంకో చేతిలో జలౌకా ధరించి దర్శనమిచ్చినట్లు పురాణాలలో పేర్కొనబడింది. పురాణాల ప్రకారం, దేవతలు, రాక్షసులు సాగర మథనం చేస్తున్నప్పుడు త్రయోదశి రోజున విష్ణువు ధన్వంతరి అవతారంలో అమృత కలశాన్ని పట్టుకుని కనిపించాడు. అదే రోజున ధన్వంతరి పుట్టినరోజుగా భావిస్తారు. అప్పటినుంచి ప్రతి ఏటా ధన్వంతరి జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు.జాతీయ ఆయుర్వేద దినోత్సవం పురస్కరించుకొని త్యాగరాజస్వామి దేవస్థానం నందు ఆయుష్ శాఖ నంద్యాల మరియు ఆరోగ్య భారతి ఆధ్వర్యంలో డా.యశోదర సీనియర్ మెడికల్ ఆఫీసర్, డా.ఐ.వి సుబ్రహ్మణ్యేశ్వర కుమార్ ఆనో రెక్టల్ సర్జన్, డా. బాలకృష్ణ, డా.పరమేశ్వర్ రెడ్డి, సిబ్బంది ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేశారు. అనంతరం ఆయుర్వేద వైద్యులకు, వాయిద్యకారులకు మరియు పెద్దలకు ఘనంగా సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తాదులందరికి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో యం. సుబ్రహ్మణ్యం (ఏఈ) ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు, రామ మద్దయ్య (టిడిపి కౌన్సిలర్), యం.శీనయ్య ట్రెజరర్, నాగ పుల్లయ్య (ట్రెజరర్), బాంబే వెంకటేశ్వర్లు, శేఖర్, చిందుకూరు శ్రీనివాసులు, తిరుపతయ్య, జర్నలిస్ట్ పరదేశి సుబ్బయ్య, నాయీబ్రాహ్మణ బందువులు, మిత్రులు, భక్తులు అధిక సంఖ్యలో అత్యంత భక్తి శ్రద్ధలతో పాల్గొనడం జరిగింది.



## నగరపాలక సంస్థలో ఘనంగా ఆయుధపూజ.

**తిరుపతి నగరపాలక సంస్థ**



**తిరుపతి చీఫ్ బ్యూరో అక్టోబర్ 29పల్లె వెలుగు న్యూస్** తిరుపతి నగరపాలక సంస్థలో మంగళవారం సాయంత్రం ఆయుధపూజ ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ ఎన్.మౌర్య పాల్గొని అమ్మవారికి, నగరపాలక సంస్థ వాహనాలకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరపాలక సంస్థలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అందరూ వాహనాలను జాగ్రత్తగా నడపాలని, అందరూ ఆయురారోగ్యాలు కలిగి ఉండాలని అన్నారు. ఈ ఆయుధపూజ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్లు సేతుమాధవ్, రవి, మేనేజర్ హసీమ్, డి.ఈ.లు, తదితరులు ఉన్నారు.

## ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తాం,

**కౌన్సిల్ లో 12అంశాలకు ఆమోదం,**



**ఆత్మకూరు అక్టోబర్ 29 పల్లె వెలుగు న్యూస్** ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో అధికారులు ప్రజాప్రతినిధులు కౌన్సిలర్లు పట్టణ ప్రజలు సహకారంతో మెరుగైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు పట్టణాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ కమిషనర్ రమేష్, బాబు, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారూఫ్ ఆసియా, అన్నారు,మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశాన్ని మున్సిపల్ అధికారులు నిర్వహించారు, ఈ సమావేశంలో పట్టణ అభివృద్ధికి సంబంధించి 13 అంశాలను ప్రవేశపెట్టగా 12 అంశాలను ఆమోదిస్తూ కౌన్సిల్ సభ్యులు తీర్మానం చేశారు, ఈ సందర్భంగా కమిషనర్ చైర్మన్ లు మాట్లాడుతూ పట్టణంలో ప్రధానంగా డంపు యార్డ్ సమస్య ఉందని డంపు యార్డ్ సమస్యనుపరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు, విద్యుత్ స్తంభాలు పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పట్టణంలో పారిశుద్ధ్యం లోపించకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు, డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయడంతో పాటు అవసరమైన చోట డ్రైనేజీలను ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు పడకుండా చూస్తామన్నారు, పట్టణ ప్రజలకు నాణ్యమైన మౌలిక వసతులను కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటామని అన్నారు, అలాగే పట్టణ అభివృద్ధిలో భాగంగా ఇది వరకే ప్రధాన రహదారి వెంట మరమ్మతులకు గురైన బట్ట ఫై విద్యుత్ దీపాలను పునాదించడంతోపాటు అందంగా ఆకర్షణీయంగా ఉండేందుకు విద్యుత్ స్తంభాలను విద్యుద్దీపాలతో అలంకరించడంతో జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఏ రషీద్, ఆర్ ఐ నాగబ్రహ్మం, వైస్ చైర్మన్ రాజగోపాల్,వార్డ్ కౌన్సిలర్లు పాణ్యం పార్వతి,లక్ష్మమ్మ, కైరున్ బి,గౌసు లాజం, యూనస్,విజయ్ కుమార్, రంగస్వామి, ప్రిన్సిపాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,




## సైబర్ మోసగాళ్ల- మోసపూరిత లింకులు

**పాములపాడు, అక్టోబర్ 29పల్లె వెలుగు న్యూస్** పాములపాడు మండలం పరిధిలోని గ్రామ ప్రజలకు ఎస్సై సురేష్ బాబు చక్కటి సందేశాన్ని తెలిపారు. దీపావళి ధమాకా అంటూ లింకుల ద్వారా చేస్తున్నారని మోసపూరిత లింకులను నమ్మవద్దని అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ బాబు మాట్లాడుతూ, ముంగిట సైబర్ నేరగాళ్లు నకిలీ టపా సులు పేలుస్తున్నారు. ప్రముఖ ఈ- కామర్స్ సంస్థల పేర్లతో నకిలీ వెబ్సైట్ల లింకులు పంపించి ఆర్డర్ చేయాలంటూ డబ్బు కొట్టేసేందుకు ప్రయత్నిస్తున్నారు.. రెండు రోజులుగా దీపావళి పేరుతో మోసపూరిత లింకులు పెద్దఎత్తున వెళ్తు న్నట్లు సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపారు. వెబ్లింకులు.. ఏపీకే ఫైళ్లు.. దీపావళికి చాలామంది వస్త్రాలు, వాహనాలు, వంట, ఇంటి సామగ్రి, ఎలక్ట్రానిక్ ఉత్ప త్తులు, ఫర్నిచర్ తదితర వస్తువుల్ని కొనేందుకు ఆసక్తి చూపుతుంటారు. దీనికి తగ్గట్టే ఈ-కామర్స్ వెబ్సైట్లు పోటాపోటీగా ప్రత్యేక ఆఫర్లు ప్రకటిస్తున్నాయి. ఇదే అవకాశంగా సైబర్ ముఠాలు రంగంలోకి దిగుతున్నాయి. పండగ ఆఫర్ పేరుతో వెబ్లింకులు, ఫోన్ డేటా మొత్తం గ్రహించే ఏపీకే ఫైళ్లను వాట్సాప్ నకు పంపిస్తున్నారు. వీటిని క్లిక్ చేస్తే వెబ్సైట్లోకి తీసుకె ళ్తుంది. పొరపాటున డబ్బు చెల్లించినా వస్తువులు మాత్రం డెలివరీ అవ్వవు. నేరగాళ్లు ఈ-కామర్స్ వెబ్సైట్లలో 50 శాతం రాయితీ పొందాలంటూ ఏపీకే ఫైళ్తో కూడిన లింకులు పంపిస్తు న్నారు. వీటిని క్లిక్ చేస్తే ఫోన్లోని ఫోటోలు, వ్యక్తిగత వివరాలన్నీ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్తుంది. కార్లు, బైకులు గెలు చుకోవడానికి బంపర్ డ్రా, లాటరీల పేరుతో ఈ-కామర్స్ సంస్థల పేర్లతో సందేశాలు పంపిస్తున్నారు. నిజమేనని నమ్మితే జేబు ఖాళీనే.



# స్వర్ణాంధ్ర -2047 లక్ష్య సాధనకు కృషి చేయండి..!

## జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ -2047 ప్రణాళికలో భాగంగా కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ పై సమీక్ష సమావేశంలి

**కడప, ఛీఫ్ బ్యూరో అక్టోబర్ 29 పల్లె వెలుగు న్యూస్** స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్-2047 ఆశయ సాధనలో భాగంగా.. ఐదేళ్ల (2024-29) జిల్లా విజన్ ప్లాన్ లక్ష్యాన్ని ఛేదించేందుకు కృషి చేయాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ అదితి సింగ్.. అధికారులను ఆదేశించారు.

మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. జిల్లా విజన్ ప్లాన్ ప్రణాళిక రూపకల్పనపై.. కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ పై జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్.. డిఆర్వో గంగాధర్ గౌడ్ తోకలిసి అన్ని శాఖలజిల్లాఅధికారులతో సమీక్షాసమావేశంనిర్వహించారు

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు.. విజన్ ఆంధ్రప్రదేశ్ ఏ2047 లక్ష్య సాధనలో భాగంగా.. ప్రయారిటీ. సెక్టార్లలోని అన్ని శాఖలపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లా అభివృద్ధి ప్రణాళికను రూపొందించడం జరుగుతోందన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా జిల్లా విజన్ ప్లాన్ రూపకల్పన చేసుకుని.. రానున్న ఐదు సంవత్సరాల (2024-25 నుండి 2028-29)లో జిల్లాను అన్ని అభివృద్ధి చేసే విధంగా ఆయా శాఖలు మండల మండలన స్థాయిలో విజన్ ప్లాన్ కోసం ప్రణాళికలు రూపొందించుకుని.. లక్ష్య సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధనలో భాగంగా.. జిల్లాలో ప్రాథమిక రంగాలైన వ్యవసాయం, అటవీ శాఖ, సోషల్ ఫారెస్ట్రీ, ఉద్యాన, పశు సంవర్ధక, మత్స్య శాఖ, మార్కెటింగ్, పౌర సరఫరాల శాఖ, హౌసింగ్, హ్యాండ్ లూమ్స్, విద్యా, వైద్య శాఖలు, ఐసిడిఎస్ డ్వామా, డిఆర్డీఏ, ఆర్ అండ్ బి, విద్యుత్, గ్యాస్, మైనింగ్, టూరిజం, టెంపుల్ టూరిజం, పరిశ్రమల శాఖ తదితర శాఖల్లో.. కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ పై సంబంధిత అధికారులతో లక్ష్య సాధన, పురోగతిపై.. జిల్లా ఇంచార్జి కలెక్టర్ సమీక్షించారు.అంతేకాకుండా.. అనుభవం ఉన్న యువత, విద్యార్థులు, ప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు. స్వర్ణాంధ్ర విజన్ - 2047 సాధించడానికి.. జిల్లాకు నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన కోసం ప్రతిఒక్కరు.. సమన్వయంతో సమర్థవంతంగా పనిచేయాలన్నారు. జిల్లా ఆర్థికాభివృద్ధి, తలసరి ఆదాయం పెంచేలా కీలకమైన శాఖలన్నీ సహాయ సహకారాలు అందిపుచ్చుకుని ముందుకు సాగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కడప ఆర్డీఓ వెంకటపతి, సీపీవో వెంకట్రావు, డిఎఫ్ఓ శివ కుమార్, డిపిఓ రాజ్యలక్ష్మి, జిల్లా వ్యవసాయ శాఖ జీడి నాగేశ్వరరావు, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి సురేష్ కుమార్,



డిప్యూటీ డిఎంహెచ్ ఓ డా. ఉమామహేశ్వర కుమార్, డి.ఆర్.డి.ఎ పి.డి ఆనంద్ నాయక్, మెప్మా పీడీ సురేష్ రెడ్డి, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, జిల్లా విద్యాశాఖ అధికారి అనురాధ, డ్వామా పీడి జోయల్ విజయ్ కుమార్, పీఆర్ ఎస్ఈ శ్రీనివాసులు రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మద్దిలేటీ స్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మ వార్ల హుండీల లెక్కింపు



**బేతంచెర్ల అక్టోబర్ 29 పల్లె వెలుగు న్యూస్** శ్రీ మద్దిలేటీ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రం ను దర్శించుకున్న భక్తులు స్వామి అమ్మవార్ల హుండీలో సమర్పించిన ముడుపులు, కానుకలను మంగళవారం నాడు ఉపకమిషనర్ %ఉ%శ్రీ మద్దిలేటీ స్వామి దేవాలయ కార్య నిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు, దేవాదాయ అధికారి వై. బ్రహ్మానంద రెడ్డి, ఆలయ సిబ్బంది కలిసి హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు.గత 29 రోజుల స్వామి వారి హుండీ వరకు 14 లక్షల 50 వేల 809 రూపాయలు నగదు మరియు 24 గ్రాముల బంగారు, 900 గ్రాముల వెండి వచ్చిందన్నారు.అలాగే శ్రీ మహాలక్ష్మి అమ్మ వారి హుండీ లెక్కింపు గత 29 రోజులకు నగదుగా 2 లక్షల 79 వేల 953 రూపాయలు సమాకురింది.మొత్తంగా శ్రీ మద్దిలేటీ స్వామి మహాలక్ష్మమ్మల హుండీలద్వారా 17 లక్షల 30 వేల 762 రూపాయల నగదుతో పాటు 24 గ్రాముల బంగారు,900 గ్రాముల వెండి సమకూరిందనిఉప కమిషనర్ %ఉ%ఎఓ ఎం రామాంజనేయులు ప్రకటన ద్వారా తెలియజేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధికి రూ. 30 లక్షల చెక్కును మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి అందజేత



**బనగానపల్లె . అక్టోబర్ 29 . పల్లె వెలుగు న్యూస్** :విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయనిధికి రూ. 30 లక్షల చెక్కును రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి నంద్యాల మ్యుటువల్లి ఎయిడెడ్ కో - ఆపరేటివ్ డిస్ట్రిక్ట్ ఫెడరేషన్ (జిల్లా మహిళా సమాఖ్య) అందజేసింది. మంగళవారం నంద్యాల జిల్లా బనగానపల్లెలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని, డీఆర్డీఎ పీడీ శ్రీధర్ రెడ్డి, ఎపీఎం శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం డ్వాక్రా మహిళా సంఘాల తరపున సీఎం రీలిఫ్ ఫండ్ కు రూ. 30 లక్షల చెక్కును వారు అందజేయడం జరిగింది. ముఖ్యమంత్రి సహాయనిధి కోసం రూ. 30 లక్షలు చెక్కును అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్న డ్వాక్రా మహిళా సంఘాలను, జిల్లా మహిళా సమాఖ్య అధికారులు, సిబ్బందిని ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. వరదలు, తుఫానులు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు అందరూ స్వచ్ఛందంగా కదిలి వచ్చి.. బాధితులను ఆదుకోవడం అభినందనీయమని మంత్రి తెలిపారు.



## ప్రజల వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తాము

### -మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



**బనగానపల్లె . అక్టోబర్ 29 . పల్లె వెలుగు న్యూస్** :నంద్యాల జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజల వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు.మంగళవారం బనగానపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను మంత్రి స్వయంగా స్వీకరించడం జరిగింది. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు. బాధిత ప్రజలు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా ఆయా సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించారు.లి

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని బాధితులకు హామీ ఇవ్వడం జరిగింది. అలాగే చట్టబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో మంత్రి సంబంధిత అధికారులతో అక్కడిక్కడే ఫోన్ లో మాట్లాడి పరిష్కరించడం జరిగింది. మిగిలిన సమస్యలపై చర్చించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని మంత్రి తెలిపారు. ఈ అర్జీలు స్వీకరణ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు, వృద్దులు, యువకులు, వికలాంగులు తరలిరాగా.. వారి సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించడంతో బాధితుల నుంచి సర్వత్రా సంతోషం వ్యక్తమైంది. అర్జీల స్వీకరణ కార్యక్రమానికి నంద్యాల జిల్లా వ్యాప్తంగా వచ్చిన పలువురు కార్యకర్తలు, నాయకులు ఈ సందర్భంగా మంత్రిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## తెలుగుగంగ కాలువలో గల్లంతైన యువకుడి కోసం గాలింపు

**మహానంది అక్టోబర్ 29 పల్లె వెలుగు న్యూస్** మహానంది మండలం గాజులపల్లె గ్రామ సమీపంలోని తెలుగుగంగ ప్రధానకాల్వలో సిరివెళ్ల మండలం మహాదేవపురం గ్రామానికి చెందిన సుధాకర్(25) అనే యువకుడు ఆదివారం గల్లంతయ్యాడు.మహానంది ఎస్ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు సుధాకర్ అనే యువకుడు ఆదివారం పుట్టినరోజు వేడుకలను స్నేహితులతో కలిసి,తెలుగుగంగ కాలువ వద్ద నిర్వహించుకుంటున్న సమయంలో,ప్రమాదవశాత్తు తెలుగుగంగ కాలువలో పడి గల్లంతయాడని తల్లి సుజానమ్మ ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.అతని స్నేహితులు సుధాకర్ ని కాపాడడానికి ప్రయత్నించగా,నీటి ప్రవాహానికి కొట్టుకొని పోయాడని అన్నారు.సుధాకర్ తల్లి సుజానమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని,యువకుడి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టామన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభలు





**మహానంది అక్టోబర్ 29పల్లె వెలుగు న్యూస్** భూ సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు మహానంది రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకట సుబ్బారావు తెలిపారు.మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలోని అంకాలమ్మ గుడి ఆవరణలో గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలకు సంబంధించిన అన్ని రకాల ఫిర్యాదులు,ఈ గ్రామ సభలోనే అందజేయచ్చు అన్నారు.అనంతరం రీసర్వేలో వచ్చిన భూ సమస్యల వినతులను గ్రామసభలో స్వీకరించారు.ఈ కార్యక్రమంలో రీసర్వే డిప్యూటీ తహసిల్దార్ కామేశ్వర్ రెడ్డి,టీడీపీ మండల అధ్యక్షుడు ఉల్లి మధు,మండల సర్వేయర్ రఫీ,టిడిపి నాయకులు,వీఆర్వోలు,గ్రామ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహానంది క్షేత్రంలో వైభవంగా ప్రదోషకాల నందీశ్వరాభిషేకం



**మహానంది అక్టోబర్ 29 పల్లె వెలుగు న్యూస్** మహానంది పుణ్యక్షేత్రంలో గర్భాలయం ఎదురుగా కొలువైన నందీశ్వరుడికి ప్రదోషకాలంలో అభిషేకార్చన పూజలు వైభవంగా నిర్వహించారు.ఆశ్వీయుజ బహుళ త్రయోదశి మహాప్రదోషం సందర్భంగా వేదపండితులు,అర్చకులు వేదమంత్రాలతో ప్రదోషకాల నందీశ్వరాభిషేకం,ప్రదోషకాలపూజలు నిర్వహించారు.ముందుగా గణపతిపూజ,పుణ్యాహవాచనం,నవదేవతాధ్యానం,పీఠపూజానంతరం వివిధ సుగంధద్రవ్యాలతో అభిషేకార్చనలు,హారతి పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యాలయంలో దేవస్థానం అధికారులు,సిబ్బంది,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య

### -ఆయా శాఖల దరఖాస్తులు 51..




**కొత్తపల్లి: అక్టోబర్ 29పల్లె వెలుగు న్యూస్** ప్రజల సమస్యలను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా పరిష్కరిస్తామని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం నందు మంగళవారం ప్రజా సమస్య పరిష్కార వేదికను ఎంపీడీవో మేరీ, తాసిల్దారు ఉమారాణి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య పాల్గొనడం జరిగింది ముందుగా ఎంపీడీవో మేరీ తాసిల్దార్ ఉమారాణి ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతమని , పరిష్కరించే విధంగా కృషి చేస్తామని చెప్పడం జరిగింది. ఆయా గ్రామాల ప్రజలు సమస్యలను దరఖాస్తుల ద్వారా ఇవ్వడం జరిగింది 12 గ్రామపంచాయతీలా గాను 51 దరఖాస్తులు వచ్చాయన్నారు . సంబంధిత శాఖల అధికారులు ద్వారా పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఇందులో భూముల సమస్యలకు సంబంధించి 32 ఎంపీడీఓకు 8. వ్యవసాయ శాఖకు 2, రోడ్లు భవనాలకు చెందినది 1. విద్యాశాఖకు చెందినది 2. డీఆర్డీఏ-1, హౌసింగ్ శాఖకు చెందినది 1 ఎస్ ఇ .ఇరిగేషన్ 3 ఎస్ ఎస్ పి 1 దరఖాస్తులు చేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో , డీప్యూటీ తహసీల్దార్ పెద్దన్న, ఏపీఎం పుల్లయ్య, ఏఓ మహేష్, ఎంఈఓలు బ్రహ్మం నాయక్, ఇనాయతుల్లా, పశువైద్యాధికారి భువనేశ్వరి, ఎర్రమఠం, గోకరవం, కొత్తపల్లి ప్రాథమి ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు జకీర్ విజయేంద్ర దీపానాగ శ్రేణి, మహమ్మద్ బేగ్, ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగేశ్వరమ్మ, ఆయా శాఖల అధికారులు, సర్పంచు చంద్రశేఖర్ యాదవ్ ప్రజలు రైతులు పాల్గొన్నారు.



# 'గేమ్ ఛేంజర్' ఉత్తరాదిన విడుదల చేసేది ఎవరంటే..





రామ్ చరణ్ హీరోగా నటిస్తున్న 'గేమ్ ఛేంజర్' చిత్రం పై అంచనాలు భారీగా పెరుగుతున్నాయి. ప్రస్తుతం ఈ చిత్రం నార్త్ ఇండియా డిస్ట్రిబ్యూషన్ రైట్స్ ఫ్యాన్సీ మొత్తానికి అమ్ముడయ్యాయి. ఇది రామ్ చరణ్ కెరీర్‌లోనే హయ్యస్ట్. దర్శకుడు శంకర్ తెరకెక్కించిన "గేమ్ ఛేంజర్" కోసం దేశవ్యాప్తంగా సినీ ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. జనవరి 10, 2025న సంక్రాంతికి ఈ చిత్రం భారీ ఎత్తున విడుదల కాబోతోంది. ఇటీవల విడుదలైన "జరగండి", "రా రా మచ్చ" అనే రెండు ఎలక్ట్రిఫైయింగ్ పాటలు శ్రోతలను తెగ ఆకట్టుకున్నాయి. ఈ చిత్రం నుంచి రావాల్సిన టీజర్, ట్రైలర్ మరియు మిలిగిలిన పాటలు కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే. "గేమ్ ఛేంజర్" ప్రీ-రిలీజ్ బిజినెస్ గురించి ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ మూవీని నార్త్‌లో అనిల్ తడాని ఫిల్మ్స్ ద్వారా రిలీజ్ చేయబోతోన్నారు. ఉత్తర భారతదేశ పంపిణీ హక్కులను భారీ మొత్తానికి కొనుగోలు చేసినట్లు ఈ మేరకు మేకర్స్ ప్రకటించారు. ఇక నార్త్‌లో ఈ చిత్రాన్ని ఎక్కువ థియేటర్లలో రిలీజ్ చేయబోతోన్నారు.

"గేమ్ ఛేంజర్"లో రామ్ చరణ్ నిజాయితీగా గల ఐఏఎస్ అధికారిగా, అణగారిన వర్గాల సంక్షేమం కోసం పోరాడే రాజకీయ నాయకుడిగా కనిపించబోతోన్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ కథానాయికగా, తెలుగు నటి అంజలి కీలక పాత్రలో నటిస్తున్నారు. తమన్ సంగీతం, నేపథ్య సంగీతం స్పెషల్ అట్రాక్షన్ కానుంది. ఎడిటింగ్‌ను బాధ్యతను ప్రఖ్యాత ద్వయం షమ్మర్ ముహమ్మద్, రూబెన్ నిర్వహిస్తున్నారు. హైదరాబాద్, న్యూజిలాండ్, ఆంధ్రప్రదేశ్, ముంబై, చండీగఢ్‌తో సహా విభిన్న ప్రదేశాలలో షూట్ చేసిన "గేమ్ ఛేంజర్" విజువల్ వండర్‌గా ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. కార్తీక్ సుబ్బరాజ్ అందించిన పవర్ ఫుల్ స్టోరీకి శంకర్ తన విజన్‌ను జోడించి భారీ ఎత్తున తెం ˇకెక్కించారు. శ్రీ వెం కటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడి యోస్ బ్యాన ర్‌పై దిల్ రాజు ప్రతిష్టా త్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు

# 'అయాన్.. నా గొడ్డలి ఎప్పుడు తీసుకెళ్లావ్'





అల్లు అర్జునతన పిల్లలు అయాన్, అర్హా చేసే అల్లరిని చూసి మురిసిపోతుంటారు. ఆ వీడియోలను సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకుంటారు. ఆయన సతీమణి స్నేహారెడ్డి తాజాగా హాలోవీన్ కాస్ట్యూమ్స్‌లో ఉన్న వీరి ఫొటోలను షేర్ చేశారు. ఆ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతుంది. ఆ పోస్ట్‌ను అల్లు అర్జున్ తన ఇన్‌స్టాలో పంచుకుంటూ ఆసక్తికర కామెంట్ చేశారు. ఇందులో అయాం, అర్హలు ఘోస్ట్ కాస్ట్యూమ్‌లో ఉండగా, అయాన్ ఓ చేతిలో గొడ్డలి పట్టుకుని నిలబడ్డాడు. ఈ ఫొటోపై 'అయాన్.. నా షూట్ నుంచి గొడ్డలి ఎప్పుడు తీసుకెళ్లావ్' అంటూ అల్లు అర్జున్ నవ్వుతున్న ఎమోజీలను పంచుకున్నారు.సుకుమార్ దర్శకత్వంలో అల్లు అర్జున్ హీరోగా ఎర్రచందనం స్మగ్లర్ పాత్రలో కనిపించిన సంగతి తెలిసిందే. పాన్ ఇండియా స్థాయిలో భారీ విజయాన్ని సాధించిన ఈ చిత్రానికి కొనసాగింపుగా 'పుష్ప: ది రూల్' (%ూబంప్త్రజూఖ% -2) తెరకెక్కుతుంది. ఈ మూవీకి సంబంధించి విడుదల చేసిన ఓ పోస్టర్‌లోనూ అల్లు అర్జున్ గొడ్డలి పట్టుకొని నిలబడిన స్టిల్ వైరఅయిం ది. ఇప్పుడు అదే తరహా గొడ ్డలి పట్టు కొని అయాన్ ఫొటో దిగ డంతో అభిమా నులు ప్రేక్షకుల ముందుకు రానుంది.

# విడుదలకు సిద్ధమైన రాంగోపాల్ వర్మ 'శారీ'



ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మ డెన్ నుంచి వస్తున్న 'శారీ' ) చిత్రం డిసెంబరు 20న థియేటర్‌లో విడుదలకానుంది. ఈ మేరకు మేకర్స్ అధికారికంగా రిలీజ్ డేట్ వెల్లడించారు. ఇందులో యువనటి ఆరాధ్య దేవి ) హీరోయిన్‌గా నటించగా, సత్య యాదు హీరో. పలు వాస్తవిక సంఘటనల ఆధారంగా ఈ సైకలాజికల్ థ్రిల్లర్ మూవీగా రూపొందించారు.

తమిళం, తెలుగు, హిందీ, మలయాళ భాషల్లో రూపొందిన ఈ చిత్రానికి గిరి కృష్ణ కమల్ దర్శకుడు. ఆర్జీవీ ఆర్వీ ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మితమైంది. అతి ప్రేమ భయంకరంగా ఉంటుందనేది ఈ సినిమా మూల కథ.



# 'రోజులు మారాయి' కోసం అమ్మ ఎంతో పట్టుబట్టింది



"ఎన్నో అవార్డులు అందుకున్నప్పటికీ ఏఎన్నార్ జాతీయ అవార్డు విషయంలో నా భావోద్వేగం వేరు. నా వాళ్లు నన్ను గుర్తించి అవార్డు ఇవ్వడం గొప్ప విషయంగా అనిపించింది. ఈ రోజున రచ్చ గెలిచి.. ఇంట గెలిచిన అనుభూతి కలిగింది" అని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. సోమవారం హైదరాబాద్‌లో హిందీ నటుడు అమితాబ్ బచ్చన్ చేతుల మీదుగా ఏఎన్నార్ జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు.

అంతకుముందు అమితాబ్ బచ్చన్ చిరంజీవి తల్లి అంజనా దేవికికాళ్లకు నమస్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. చిరంజీవి సైతం అమితాబ్ పాదాలకు నమస్కారం చేశారు. ఈ సందర్భంగా చిరంజీవి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.

ఈ వేడుకలో అమ్మను ముందు వరసలో కూర్చోబెట్టడానికి ఓ కారణం ఉంది. అమ్మ ఏఎన్నార్‌కు పెద్ద అభిమాని. నేను ఆమె కడుపులో ఉన్నప్పుడు.. నిండు నెలలతో ఉన్న టైమ్‌లో నాన్నను ఓ కోరిక కోరింది. ఏఎన్నార్ 'రోజులు మారాయి' చూడాలి.. ప్రసవం అయితే బయటకు పంపరని పట్టుబట్టింది. దీంతో నాన్న జట్కా బండిలో సినిమాకి తీసుకెళుతుండగా.. బండి తిరగబడింది. దీంతో నాన్న ఇంటికి వెళ్లిపోదామంటే 'నేను సినిమాకు వెళ్లాల్సిందే' అని అమ్మ పంతం పట్టి సినిమా చూసింది. నాగేశ్వరరావు అంటే అమ్మకు ఉన్న అంతటి అభిమానం.. ఆ రక్తం ద్వారా నాకు వచ్చిందేమో అనిపిస్తుంటుంది. నాకు ఆయన డ్యాన్సులంటే చాలా ఇష్టం. ఆయన పాటలొస్తే తనని అనుకరిస్తూ డ్యాన్సులు చేసేవాణ్ని. అలాంటి ఏఎన్నార్ నా గురించి గొప్పగా మాట్లాడారు. 'నాకు ఎముకలున్నాయి.. చిరంజీవికి ఎముకలు లేవు అని ఓ సందర్భంలో ప్రశంసించారు. 'నేను డ్యాన్సులకు ఆద్యుణ్ని. ఆ డ్యాన్సులకు స్పీడ్, గ్రేస్ పెంచింది చిరంజీవే. హీరోయిన్లతో చిరు డ్యాన్స్ వేస్తుంటే నేను ఆయన్నే చూస్తానని ఏయన్నార్ చెప్పారు. వారి కృషి ఫలితంగానే చిత్ర పరిశ్రమ ఇక్కడికి వచ్చింది. ఆ కృషి ఫలితాన్నే ఇప్పుడు మనం అనుభవిస్తున్నాం. 'మెకానిక్ అల్లుడు'లో ఏఎన్నార్‌తో కలిసి నటించినప్పుడు ఆయన నుంచి ఎన్నో మంచి విషయాలు నేర్చుకున్నా. తను నడిచే ఎన్‌సైక్లోపీడియా అనిపించేది. ఆయన నాకు పితృసమానులు. ఆయన కుటుంబం నా పట్ల చూపే ప్రేమకు నేనెప్పుడూ దాసుడినే. ఏఎన్నార్ పురస్కారం నాకు దక్కడం నా పూర్వ జన్మ సుకృతం. ఈ అవార్డు నా సినీ జీవితానికి పరిపూర్ణత ఇచ్చింది. నా జీవితాంతం ఈ జ్ఞాపకాన్ని మనసులో పెట్టుకుంటాను" అని అన్నారు

**నాన్న పొగడ్త కోసం...**

"నా గురువు, స్ఫూర్తి అమితాబ్ బచ్చన్ చేతుల మీదుగా ఈ ఏఎన్నార్ జాతీయ అవార్డు అందుకోవడం గర్వంగా ఉంది. పద్మభూషణ్ అవార్డు వచ్చినప్పుడు నాకు సినిమా పరిశ్రమ సన్మానం చేసింది. ఆ సమయంలో అమితాబ్ నా గురించి మాట్లాడుతూ 'చిరంజీవి కింగ్ ఆఫ్ ఇండియన్ సినిమా' అన్నారు. ఆ మాటలు విన్నాక నాలో చిన్న వణుకు కనిపించింది. ఇండియన్ సినిమాకి బాద్‌షా, చక్రవర్తి అయిన ఆయన నుంచి ఆ మాటలు రావడమంటే ఎంత పెద్ద విషయమో కదా. అవి నాకెంతో స్ఫూర్తినిచ్చాయి. నా తొలి హిందీ సినిమా 'ప్రతిబంధ్' చేసినప్పుడు దాన్ని ముందు అమితాబ్‌కే చూపించా. 'అద్భుతంగా చేశావు చిరంజీవి.. సమాజానికి అవసరమైన అర్థవంతమైన చిత్రమిది' అని ప్రశంసించారు. నా విషయంలో నేను రచ్చ గెలిచి ఇప్పుడే ఇంట గెలిచానేమో అనిపిస్తుంది. నేను నటుడిగా ఒక్కో మెట్టు ఎదుగుతున్న టైమ్‌లో.. మా నాన్న నా సినిమా చూసి ఎప్పుడైనా పొగుడుతారా అని ఎదురు చూసేవాణ్ణి. కానీ, ఆయనెప్పుడూ ప్రశంసించలేదు. అమ్మని అడిగితే.. లేదురా ఆయన నీ గురించి చాలా గొప్పగా పొగుడుతారు. కాకపోతే బిడ్డల ఎదుట వాళ్లను

పొగిడితే అది వాళ్లకు ఆయుక్షీణం అందుకే పొగడను అని చెప్పేవారట. ఆరోజు అనిపించింది నేను ఎప్పుడో ఇంట గెలిచానని" అన్నారు.



# సంక్రాంతి పోటీ నుంచి.. తండేల్ ఔట్?



'కస్టడీ' సినిమా తర్వాత అక్కినేని నాగ చైతన్య నటిస్తోన్న కొత్త చిత్రం తండేల్ మెచ్చుటగా మూడోసారి దర్శకుడ చందూ మొండేటి తో జత కట్టిన ఆయన ప్రస్తుతం ఆ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. సాయి పల్లవి రెండోసారి చైతూతో చేస్తుండగా దేవీ శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమాని పాన్ ఇండియా ప్రాజెక్ట్ రిలీజ్ చేయడానికి గీత ఆర్ట్స్ ప్లాన్ చేసింది. అయితే ఈ సినిమా విడుదల విషయంలో అనేక వార్తలు వినిపిస్తున్న సమయంలో ఈ చిత్ర దర్శకుడు ఓ సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌లో తంగేల్ రిలీజ్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

జనవరికి తండేల్ సినిమా విడుదలకు సిద్ధంగా ఉంటుందని, మరో 10 రోజుల చిత్రీకరణ మాత్రమే మిగిలి ఉందని అన్నారు. ఈ డిసెంబర్ 25కి సినిమా రిలీజ్‌కు రెడీ కాదని స్పష్టం చేశారు. అయితే ఒకవేళ రామ్ చరణ్ సినిమా గేమ్ చేంజర్ విడుదల ఉందని ఉందని అల్లు అరవింద్, వెంకీ మామ సినిమా వస్తుందని చైతన్య ఆలోచిస్తే సంక్రాంతికి కూడా తండేల్ మూవీ రిలీజ్ ఉండదని అన్నారు. దీంతో ఇప్పుడు ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి.

అక్కినేని ఫ్యామిలీకి ఎంతో కలిసొచ్చే సంక్రాంతికి తండేల్ సినిమా విడుదలపై అనుమానాలు రావడంతో సినిమా రిలీజ్ డేట్‌పై అప్డేట్ ఇవ్వాలంటూ నాగచైతన్య ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆ సినిమాలపైన ఉన్న శ్రద్ధ మీ సినిమా రిలీజ్‌పై లేదు అటూ చురకలు పెడుతునే సినిమా థియేటర్ రిలీజ్ ఏమొద్దు డైరెక్టు ఓటీటీ రిలీజ్ చేయడంటూ ఓ రేంజ్‌లో కామెంట్లు చేస్తున్నారు. ఇదిలాఉండగా.. ఇప్పటికే సంక్రాంతి పోటీలో నుంచి చిరంజీవి 'విశ్వంభరస తప్పుకోవడంతో రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్ విడుదలకు రెడీ అవుతుండగా, బాలయ్య, బాబీ సినిమా, మరోవైపు వెంకీ, అనిల్ రావిపూడి సినిమాలు బరిలో ఉన్నాయి.



# అప్పుడలా.. ఇప్పుడిలా..



సినిమా రంగంలో ఈ రోజు ఉన్నట్లు ఇంకో రోజు ఉండదు. తొలి చిత్రంతోనే సూపర్ హిట్ అందుకుని మంచి గుర్తింపు తెచ్చుకున్నవారు చాలామంది ఉంటారు. అందం, అభినయంతో తెలుగు ప్రేక్షకులను అలరించిన అలాంటి తారలు ఎందరో. పెద్దగా అవకాశాలు రాకపోయినా.. చిన్న సినిమాలతోనే బాగా ఫేమ్ తెచ్చుకుంటారు. అలాంటి హీరోయిన్స్‌లో అభిరామి (%ూఎప్త్రఅతీఖఎఱ%) ఒకరు. వేణు తొట్టెంపూడితో కలిసి 'చెప్పవే చిరుగాలి' (%జప్త్రవజూఞుఖజవ జప్త్రఅతీబస్త్రుశ్రీఱ%) చిత్రంలో నటించి మెప్పించింది. ఆ చిత్రంలో సాఫ్ట్‌గా, ట్రెడిషనల్‌గా కనిపించే అమ్మాయిగా తన నటనతో మెప్పించి తెలుగు ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టింది. ఆ చిత్రం తర్వాత థాంక్యూ సుబ్బరావ్, చార్మినార్ వంటి చిత్రాల్లో నటించింది. కానీ ఆ సినిమాలు పెద్దగా ఆడలేదు. 2000 వరకు తెలుగుతోపాటు కన్నడ, మలయాళం, తమిళంలో బ్యాక్ టూ బ్యాక్ చిత్రాల్లో నటించిన అభిరామి ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లింది. దీంతో ఆమె సినీరంగానికి దూరమయ్యింది.

దాదాపు పదేళ్లు సినిమాలకు దూరంగా ఉన్న ఆమె 2014లో మలయాళం సినిమా ద్వారా రీ ఎంట్రీ ఇచ్చింది. ప్రస్తుతం సెకండ్ ఇన్నింగ్స్ లో వరుస చిత్రాలతో దూసుకుపోతుంది. ప్రస్తుతం హీరోయిన్‌గా కాకుండా క్యారెక్టర్ ఆర్టిస్ట్ మంచి పాత్రలు అందుకుంటోంది. అమర్ అక్బర్ ఆంటోని చిత్రంలో తల్లి పాత్రలో కనిపించారు. ప్రస్తుతం తెలుగు, తమిళంలో వరుస సినిమాల్లో నటిస్తోంది. తెలుగులో భలే ఉన్నాడే, తమిళంలో వేట్టయాన్ చిత్రాలతో మెప్పించింది. అంతే కాదు సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గా ఉంటుంది. ట్రెండింగ్ దుస్తులు ధరించి ఫొటోలతో ఆకట్టుకుంటుంది. ఆ ఫోటోలు చూసిన ప్రేక్షకులు అప్పుడు ట్రెడీషనల్‌గా.. ఇప్పుడు ట్రెండీగా అంటూ కామెంట్స్ చేస్తున్నారు.